


# భార్యభర్తలు గొడవలు పడకూడదంటే?

రచన:
బ్రహ్మర్షి
తటవర్తి వీర రాఘవరావు

# భార్యభర్తలు గొడవలు పడకూడదంటే?



**రచన & ప్రచురణ: బ్రహ్మర్షి తటవర్తి వీరరాఘవరావు, B.Sc.,**

మొదటి ముద్రణ : ఏప్రిల్, 2026

ప్రతులు : 2,000

**వెల : రూ. 40/-**

**పుస్తకముల కొరకు :-**

**తటవర్తి వీరరాఘవరావు,**

**తటవర్తివారి వీధి, భీమవరం - 534 201.**

**సెల్ : 94901 71853, 9440309812**

# తటవర్తి రాజ్యలక్ష్మి గారి రచనలు

| | | |
|---|---|---|
| 1) మరోజన్మ | - | రూ.160/- |
| 2) సాధనలో స్థితులు | - | రూ.80/- |
| 3) జ్ఞానమాల | - | రూ.70/- |
| 4) దత్తాత్రేయుని 24 మంది గురువులు | - | రూ.70/- |
| 5) బుద్ధుని సూక్తులు | - | రూ.70/- |
| 6) జీవిత పరమార్థం | - | రూ.70/- |
| 7) అవిద్య అంటే? | - | రూ.70/- |
| 8) బుద్ధుని పంచశీలాలు | - | రూ.70/- |
| 9) ఆత్మ జ్ఞానం పొందలేకపోవడానికి కారణం? | - | రూ.70/- |
| 10) మనసుకు వున్న మూడు దోషాలు | - | రూ.60/- |
| 11) గురుపౌర్ణమి విశిష్ఠత | - | రూ.60/- |
| 12) మానవుడు యోగిగా ఎదగాలంటే? | - | రూ.60/- |
| 13) ఏది సరైన సాధన? | - | రూ.60/- |
| 14) పంచకోశాలు | - | రూ.60/- |
| 15) మనస్సు యొక్క స్థితులు | - | రూ.60/- |
| 16) ధార్మిక జీవితం అంటే? | - | రూ.60/- |
| 17) మానవుని కర్తవ్యాలు | - | రూ.50/- |
| 18) చిత్తవృత్తులు ఎలా ఏర్పడతాయి? | - | రూ.50/- |
| 19) చిత్తం శాంతిగా వుండాలంటే? | - | రూ.50/- |
| 20) ప్రీతి,భీతి, నీతి | - | రూ.40/- |
| 21) జీవితంలో విజయం సాధించాలంటే? | - | రూ.40/- |

**తటవర్తి వీరరాఘవరావు, రాజ్యలక్ష్మి గార్ల పుస్తకములు**
**వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకొనుటకు**
**ఈ QR codesను google lens లో స్కాన్ చేయండి.**

| | | | | |
|---|---|---|---|---|
| **Telugu Books** | **English Books** | **Hindi Books** | **Kannada Books** | **Tamil Books** |

# "భార్యాభర్తలు గొడవలు పడకూడదు అంటే?"

లోకంలో గమనిస్తే చాలా కుటుంబాల్లో భార్యా భర్తలు తరచూ గొడవలు పడుతూ ఉంటారు. కొందరైతే తిట్టుకుంటారు, కొందరు అస్తమాను పోట్లాడుకుంటూ ఉంటారు. ఆఖరికి కొట్టుకునే వారు కూడా కొందరు ఉంటారు. చూస్తే చాలా సంసారాల్లో మనకి ఇది కనిపిస్తూ ఉంటుంది.

ఇద్దరూ ఇష్టపడే వివాహం చేసుకుంటారు. ఇంకా కొంతమంది ప్రేమించుకొని మరీ పెళ్ళిళ్ళు చేసుకుంటారు, తల్లిదండ్రులతో గొడవపడి కూడా పెళ్ళిళ్ళు చేసుకుంటారు కానీ కొన్నాళ్ళకి ఇద్దరిలోనూ తగువులు వస్తూ ఉంటాయి. మాటా మాటా పడదు, ఒకరి మాట ఒకరు వినరు, ఇలాగా గొడవలు పడుతూ ఉంటారు. చివరికి ఆ గొడవలు చాలా తీవ్రమైన పరిస్థితులకి దారి తీస్తూ ఉంటాయి.

చూస్తే ఒకరంటే ఒకరికి ఇష్టమే కానీ గొడవలు ఎందుకో తెలియదు? కొన్ని సంసారాలు బాగానే ఉంటాయి కానీ కొన్ని సంసారాల పరిస్థితి ఇలా ఉంటుంది. ఇక్కడ ఏమిటంటే ఇద్దరిలో ఒకరు అడ్జస్ట్ అయితే ఏ ఇబ్బంది ఉండదు. ఒకవేళ గనుక అలా అడ్జస్ట్ కాకపోతే చాలా తీవ్రమైన పరిస్థితులు ఏర్పడుతూ ఉంటాయి.

ఒక్కొక్క సందర్భంలో కొంతమంది అడ్జస్ట్ అవుతారు. ఒక్కొక్క సందర్భంలో కొంతమంది అడ్జస్ట్ కారు. ఇది సహజంగా చాలా కుటుంబాల్లో ఉన్నదే. మరి ఇటువంటి పరిస్థితిలో ఇద్దరూ కొన్నాళ్ళు ఎడముఖం–పెడముఖం అన్నట్టుగా ఉంటారు. ఇద్దరు ఒకటి అవ్వడానికి మళ్ళీ చాలా రోజులు పడుతుంది. ఇలా బేధాభిప్రాయాలు పెరిగే కొద్దీ వాళ్ళిద్దరిలోనూ చాలా ఎడబాటు కలుగుతూ ఉంటుంది.

ఒకరి మీద ఒకరికి ఉన్న గౌరవం, ప్రేమ తగ్గిపోతూ ఉంటుంది.

అది చివరికి నష్టమే. ఇంకొకటి ఏంటంటే కొంతమందికి పిల్లలు వుంటారు, ఎదిగిన పిల్లలు కూడా ఉంటారు. ఆ పిల్లల ఎదురుగుండా వీళ్ళు ఇలా తిట్టుకుంటూ ఉంటే, గొడవలు పడుతూ ఉంటే, కొట్టుకుంటూ ఉంటే ఆ పిల్లల జీవితాలని కూడా ఇది ఎంతో ప్రభావితం చేస్తుంది.

ఏమిటి అమ్మా నాన్న ఇలా అస్తమానూ దెబ్బలాడుకుంటున్నారు అని ఎంతో బాధపడుతూ ఉంటారు. అది వాళ్ళని ఎంతో ప్రభావితం చేసి వాళ్ళ మీద దుష్ప్రభావాలు చూపిస్తూ ఉంటుంది. ఎంతో బాగా ఎదగవలసిన వాళ్ళు ఇలాంటి సంసారాల్లో అటువంటి ప్రవర్తన వాళ్ళకి అలవాటు అవుతూ ఉంటుంది. ఇది చాలా ఇబ్బందికరమైనది.

ఏ కుటుంబమైనా మరి ఇటువంటి సందర్భాల్ని అధిగమించాలంటే ఏం చేయాలో తెలుసుకోవాలి? సహజంగా ఇది పరాకాష్టకు చేరినప్పుడు ఎలాంటి పరిస్థితి వస్తుందంటే వేరే కాపురాలు పెట్టి ఆవిడ ఒక చోట, ఈయన ఒకచోట ఉండే సంసారాలు కొన్ని ఉన్నాయి. కొన్ని విడాకులదాకా కూడా వెళ్ళిపోతూ ఉంటాయి. ఇలాంటి పరిస్థితి ఏర్పడుతూ ఉంటుంది.

అందుకే దీనిమీద మనం కొంత చర్చించుకోవాల్సిన అవసరం ఉంది. దీనికి పరిష్కారం కూడా తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. ఎందుచేతనంటే సహజంగా శారీరకంగా, ఆర్థికంగా బలహీనంగా ఉండే స్త్రీ భర్త పెట్టే బాధలు భరించలేక పుట్టింటికి వెళ్ళిపోతుంది.

ప్రేమించుకుని దగ్గరైన వాళ్ళు, తల్లిదండ్రుల అనుమతితో వివాహం చేసుకున్న వాళ్ళు కూడా ఇలా గొడవలు పడుతూ ఉంటే చివరికి భార్య పుట్టింటికి వెళ్ళిపోతుంది. అలా పుట్టింటికి వెళ్ళిపోవచ్చు కాని మళ్ళీ అక్కడ కొన్ని సమస్యలు వస్తాయి.

ఆ పుట్టింట్లో కూడా ఈవిడని ఆ తల్లిదండ్రులు ఎన్నాళ్ళు భరిస్తారు. ఆ ఇంట్లో కూడా వాళ్ళ కొడుకులు, కోడళ్ళు ఉంటారు. అలాంటి చోట ఈవిడ

ఒక్కతే అక్కడికి వస్తే కొన్నాళ్ళు బాగానే ఉంటుంది కానీ తర్వాత వాళ్ళ వేధింపులు, సాధింపులు పెరిగి ఆవిడకి అక్కడా ఉండడం కష్టమవుతుంది, ఇక్కడా ఉండడం కష్టమవుతుంది. ఇక్కడికీ రాలేదు, అక్కడ కూడా ఉండలేదు. అలా ఎంతో వ్యథ పడుతూ ఉంటుంది.

అక్కడ వాళ్ళకు కూడా కొంత భారమైనట్టుగా కనిపిస్తూ ఉంటే ఆ తల్లిదండ్రులు ఆవిడకి ఏదో సర్ది చెప్పి వారిద్దరిని కలపడానికి చూస్తారు. అమ్మా! భార్యా భర్తల మధ్య ఈ గొడవలు అన్నవి సహజం. ఏదైనా సరే సర్దుకుపోవాలి అని నచ్చచెప్తారు. నచ్చ చెప్పి ఏదో రకంగా ఒప్పించి పంపిస్తారు కానీ కొద్ది రోజులకే వారు మరల గొడవలు పడుతూ ఉంటారు.

ఈ గొడవలు పెరిగి మళ్ళీ పుట్టింటికి వచ్చేస్తుంది. ఒక్కొక్క సందర్భంలో భార్య వెళ్ళిపోతే భర్త ఏదో రకంగా బ్రతిమాలి తీసుకొస్తాడు కానీ ఎంత తీసుకొచ్చినా కొన్నాళ్ళకే మళ్ళీ ఇద్దరి మధ్య తేడా వస్తుంది, భార్య వెళ్ళిపోవడం జరుగుతుంది. మరి ఇటువంటి పరిస్థితిలో ఈవిడ పుట్టింటికి వచ్చేసినప్పుడు తన బాధలు చెప్పుకుంటుంది.

వాడితోటి నేనుండలేను, అస్తమాను తిడుతున్నాడు, ఇంకా కొడుతున్నాడు. అంతేకాదు వాడితో పాటు అత్తగారి వేధింపులు ఎక్కువ అయ్యాయి, ఇంట్లో వాళ్ళ వేధింపులు ఎక్కువయ్యాయి. ఇవన్నీ నేను భరించలేకపోతున్నాను లేకపోతే చచ్చిపోతాను. ఇలాగా మాట్లాడుతూ మళ్ళీ ఇంటికి వచ్చి ఇక నేను వెళ్ళను అంటుంది.

అప్పుడు వాళ్ళ పెద్దలు, వీళ్ళ పెద్దలు ఇద్దరూ కలిసి మళ్ళీ ఏదో రాజీ చేస్తారు, మరలా కలపడానికి ప్రయత్నం చేస్తారు. అలా ఏం చేసినా, ఎన్ని ప్రయత్నాలు చేసినా వీరిద్దరి పరిస్థితి తిరిగి మొదటికే వస్తుంది. ఇలాగే చాలా సంసారాల్లో జరుగుతూ ఉంటుంది. చూస్తే ఒక రకంగా ఒకరంటే ఒకరికి ఇష్టమే. విడిపోవాలని ఎవరికీ ఉండదు కానీ పరిస్థితులు వల్ల ఎందుకో

ఉండలేరు, సర్దుకోలేరు.

వాడు చెప్పింది ఈవిడకి నచ్చదు, ఈవిడ చేసేది వాడికి నచ్చదు, అలాంటి పరిస్థితి ఏర్పడుతుంది. అంతేకాదు ఇంకా ఎన్నో కారణాలు వల్ల భార్యా భర్తలు గొడవలు పడుతూ ఉంటారు. గొడవలకు కారణాలు ఎన్నో ఉంటాయి.

ఆవిడ నా కోరికలు తీర్చలేదని, ఆయన నేను అన్నమాట కాదన్నాడని, నన్ను తిడుతున్నాడని ఆవిడ, ఎంతసేపు ఆవిడ నన్ను లెక్క చేయటం లేదని, నాకు గౌరవం ఇవ్వట్లేదని ఆయన ఇలాగా ఇద్దరు గొడవలు పడుతూ ఉంటారు. ఒక్కోసారి ఉత్తి పుణ్యానికే గొడవలు పడుతూ ఉంటారు.

అలాంటి పరిస్థితిలో మరి పెద్దలు ఏమంటారంటే వారి మనసులు కలవలేదు, వారి అభిప్రాయాలు వేరుగా ఉన్నాయి. అలాంటి వారిని కలపడం మన వల్ల కాదు అంటారు. ఎందుచేతనంటే ఏదో రకంగా ఇద్దరినీ కలపడానికి చూశారు, కానీ ఎంత శరీరాలని కలపడానికి చూసినా మళ్ళీ ఏదో తేడా వస్తుంది. ఇది అర్థంకాక ఇంక విడాకులు తీసుకోండి అని వాళ్ళే అంటారు. మరి ఇలా మనం చూస్తున్నాం.

ఈ విడాకులు తీసుకోవడం కూడా సామాన్యం కాదు, ఎన్నో ఇబ్బందులు ఉంటాయి. అలా కోర్టులకి వెళ్ళడం, భర్త మీద, వాళ్ళ కుటుంబం మీద ఎన్నో రకాలుగా కేసులు పెట్టడం జరుగుతుంది.

పోనీ విడాకులు తీసుకున్నా ఇంకా చాలా ఇబ్బందులు ఉంటాయి. కారణం వీళ్ళకి పిల్లలు కూడా ఉంటారు. పిల్లలు ఉండడం వల్ల వీళ్ళు ఎవరి దగ్గర ఉండాలి? ఎక్కడ ఉండాలి? వాళ్ళ పోషణ ఎలా? ఇలాంటి కొత్త సమస్యలు ఎదురవుతాయి. విడాకులు తీసేసుకోవడానికి ఇద్దరూ తీసుకోవచ్చు కానీ తీసుకున్నా కూడా ఇంకో కొత్త సమస్య వస్తుంది.

ఈ సమస్య పోతుంది అనుకుంటే ఇంకో సమస్యలోకి వీళ్ళు వెళ్తారు. అది కూడా కొంచెం ఇబ్బంది కలిగించేదే. మరి ఆర్థిక ఇబ్బందులు కూడా

ఉంటాయి.  కొంతమంది స్త్రీలు, భార్యలు చదువుకున్న వాళ్ళు ఉంటే ఉద్యోగం చేసుకుంటారు, ఆర్థిక ఇబ్బందులు ఏమీ ఉండవు.  కానీ కొంతమంది ఏ ఉద్యోగం లేకపోవడం వల్ల ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది.

అలాగే భర్తకి ఇంట్లో ఎవరి సహకారం లేకపోవడం వల్ల ఆ కుటుంబంలో చాలా ఇబ్బంది పడుతూ ఉంటాడు.  విడిగా ఉండడం ఇద్దరికి కష్టంగానే కనిపిస్తుంది,  అయినా పట్టుదలకు పోతూ వుంటారు.

ఒకవేళ కోర్టు తేల్చడం  లేట్ చేసినా, ఏమైనా ఇబ్బంది అయినా, ఒక్కో సందర్భంలో ఆ లాయర్లు వీరిద్దరినీ ఏదో రకంగా దోచుకోవడానికి ప్రయత్నం చేస్తూ ఉంటారు.  ఇలా రకరకాల ఇబ్బందులు వస్తాయి.  ఇటువంటి కొత్త సమస్యలు వాళ్ళకి పుట్టుకొస్తాయి.  ఎన్ని కొత్త సమస్యలు ఉన్నా కూడా విడాకులు తప్ప వాళ్ళకి వేరే దారి కనిపించదు.

ఇష్టంతోనే వారిద్దరూ ఒకటి అయ్యారు. ఇష్టపడేగా పెళ్ళి చేసుకున్నారు, చూసుకుని మరీ చేసుకున్నారు.  నచ్చింది అనేగా చేసుకున్నారు. "ఒకరంటే ఒకరికి ఇష్టమే.  కావాలి అనే పెళ్ళి చేసుకున్నారు, మరి మళ్ళీ ఎందుకు ఇలా విడిపోవాలి అనుకుంటున్నారు? ఎందుకు గొడవలు వస్తున్నాయి?"

అందుచేత భార్యా భర్తలు గొడవలు పడకూడదు అంటే ఏం చేయాలో తెలుసుకుందాం. ముఖ్యంగా ఈ గొడవలకు కారణం తెలుసుకోవాలి. ఎందుచేతనంటే ఏ సమస్యకైనా కారణం ఉంటుంది, కారణం లేకుండా ఏదీ జరగదు.

ఈ సృష్టిలో ఒక గొప్ప సిద్ధాంతం ఉంది అని పత్రి గారు మనకు చెప్తూ ఉంటారు. అది ఏమిటంటే  "కార్యాకారణ సిద్ధాంతము". అంటే  ఏ కార్యము జరిగినా దానికి ఒక కారణం ఉంటుంది. మీ జీవితంలో జరిగే ప్రతీ కార్యానికి అంటే ప్రతి సంఘటనకి ఒక కారణం ఉంటుందని తెలుసుకోవాలి.

ఎందుచేతనంటే? ఈ సృష్టిని ఆ సృష్టి కర్త సృష్టించాడు. ఆయననే హిందువులు పరబ్రహ్మ అంటారు, క్రిస్టియన్లు తండ్రి అంటారు, ముస్లింలు అల్లా అంటారు.

ఆయన ఆది, అంతం లేని ఈ సృష్టిలో కోటాను కోట్ల లోకాలు సృష్టించాడు. ఆయన ఇంకా 84 లక్షల రకాల జీవరాసులను కూడా సృష్టించాడు. వాటిలో చరాలు ఉన్నాయి, అచరాలు ఉన్నాయి.

ఇంత గొప్ప సృష్టి సాఫీగా నడపబడటానికి కొన్ని సిద్ధాంతాలు, కొన్ని నియమాలు ఆయనే ఏర్పాటు చేశాడు. ఈ నియమాలనే ధర్మాలు అంటారు. అందులో ఒక సిద్ధాంతం ఏమిటంటే "కార్యకారణ సిద్ధాంతము".

అంటే ఏ కారణం లేకుండా మీకు కష్టం రాదు, ఏ కారణం లేకుండా మీకు రోగం రాదు, ఏ కారణం లేకుండా మీకు సమస్య రాదు, ఏ కారణం లేకుండా మీకు ఆర్థిక ఇబ్బందులు రావు, ఏ కారణం లేకుండా బాంధవ్యాలు చెడిపోవు, ఏ కారణం లేకుండా భార్యాభర్తల గొడవలు పడరు.

చూడండి మీరు భర్తను కోల్పోయినా, భార్యను కోల్పోయినా, ఒక్కగా నొక్క పిల్లవాడిని కోల్పోయినా, పిల్లను కోల్పోయినా అన్నిటికీ కారణం ఉంటుంది. రోగం వచ్చినా, ఆర్థిక ఇబ్బంది వచ్చినా, ముసలితనంలో మీ పిల్లలు సరిగ్గా చూడకపోయినా దానికి కారణం ఉంది.

అందుచేత మీ జీవితంలో జరిగే ప్రతి దాని గురించి మీరు కారణం తెలుసుకునే ప్రయత్నం చేయాలి. ఎందుకంటే కారణం తెలుసుకుంటే ఆ సమస్యను పరిష్కరించుకుంటారు. సమస్య రాగానే కారణం తెలుసుకుంటే జీవితంలో ఏ సమస్యలు రాకుండా జీవించ గలుగుతారు.

అందుచేత భార్యాభర్తలు గొడవలు పడకూడదంటే ముఖ్యమైన కొన్ని కారణాలు తెలుసుకుందాం:

1. అవసరాలకు పరిమితం కాకపోవడం, కోరికలకు బానిస కావడం.
2. మాంసాహారం తీసుకోవడం.

3. ఎదుటివారిలోని లోపాలు చూడకుండా వారిలోని విశిష్టతలను చూడగలగాలి.

4. “ఇద్దరి మానసిక స్థితులు ఒకే రకంగా ఉండాలి”.

5. “ ప్రేమ సహజ గుణం కావాలి”.

# 1. అవసరాలకు పరిమితం కాకపోవడం, కోరికలకు బానిసలు కావడం:

అసలు అవసరాలు అంటే ఏమిటి? కోరికలు అంటే ఏమిటి? అన్నది తెలుసుకోవాలి. అవసరాలు శరీరానికి సంబంధించినవి, కోరికలు మనసుకు సంబంధించినవి. ప్రతి మానవుడికి శరీరం ఉంటుంది కాబట్టి శరీరం మనుగడ సాగించాలి అంటే కొన్ని అవసరాలు ఉంటాయి. ముఖ్యంగా 1) కూడు అంటే తిండి, 2) గూడు అంటే ఇల్లు, 3) గుడ్డ అంటే బట్ట, 4) తోడు అంటే భార్యకి భర్త, భర్తకి భార్య. అంటే పురుషుడికి స్త్రీ, స్త్రీకి పురుషుడు అవసరం. శరీరం మనుగడ సాగించాలి అంటే ఇవి తప్పనిసరి అవసరాలు.

కానీ మానవుడు అవసరాలకు పరిమితం కావట్లేదు. కోరికలకు బానిసవుతున్నాడు. ఎందుచేతనంటే మానవుడు అంటే శరీరం ఒక్కటే కాదు శరీరంతో పాటు మనసు ఉంది, ఈ మనసు పని ఎప్పుడూ కోరికలు కోరుతూ ఉంటుంది. ఒక కోరిక తీరిపోతే ఇంకొక కోరిక, ఆ కోరిక తీరిపోతే ఇంకొక కోరిక అలా కోరుతూనే వుంటుంది.

భార్య కోరికలు భార్యకు ఉంటాయి, భర్త కోరికలు భర్తకు ఉంటాయి, పిల్లలకు చిన్నప్పటి నుంచి వారి కోరికలు వారికి ఉంటాయి. ఈ మనసుకు శరీర అవసరాలతో పనిలేదు, ఎంతసేపు తన గొడవే తనది! ఈ మనసు గుణం ఏది చూస్తే అదే కావాలని అంటుంది. ప్రక్కవాడి కారు చూస్తే కారు కావాలంటుంది, మేడ చూస్తే మేడ కావాలంటుంది, నెక్లెసు చూస్తే అది

కావాలంటుంది.

కాని కోరికలు కోరడం తేలికే కాని తీర్చుకోవడమే కష్టం. ఈ కోరికలు కోరే మనసు తనకు ఆ కోరిక తీర్చుకునే శక్తి ఉందా? లేదా? అనేది దానికి అనవసరం. అది తీరకపోతే  భార్య భర్తతో... భర్త భార్యతో..  గొడవలు పడతారు.

కోరికలకు బానిస అవడం వల్ల ఈ రకమైన గొడవలు పడుతూ ఉంటారు. ఆ కోరికను అదుపు చేసుకోగలిగితే అసలు గొడవలే ఉండవు. కానీ కోరికలకి బానిస అయిన వారు అదుపు చేసుకోలేరు.

అందుచేత  కుటుంబ కలహాలు వస్తూ ఉంటాయి, అసలు కోరికలే కుటుంబ కలహాలకు ఒక ముఖ్య కారణం, అందుకే అవసరాలకు పరిమితమైతే ఏ ఇబ్బంది ఉండదు. అవసరాలకు పరిమితమైతే ఎవరికైనా ఉన్నది సరిపోతుంది, కాని కోరికలకు బానిస అయితే ఎంత ఉన్నా సరిపోదు. అందుచేత మానవుల అవసరాలు, కోరికల గురించి కొంచం వివరంగా తెలుసుకుందాం.

1.కూడు :- అంటే భోజనం. ప్లేటు మీల్స్ తిన్నా అవసరం తీరుతుంది. అదే కోరికకు బానిస అయితే  ఫైవ్ స్టార్ మీల్స్  కావాలంటారు, రోజూ ఎక్కడ తేగలరు?

2.గూడు :- ఎవరికైనా ఎండకి, వానకి రక్షణ కోసం, రాత్రి నిద్ర పోవడం కోసం  ఒక గూడు కావాలి. దానికి చిన్న ఇల్లు ఉంటే సరిపోతుంది. దానికి ప్యాలెసు లాంటి ఇల్లు కావాలనుకోవడం కోరిక అవుతుంది.

3.గుడ్డ :- అంటే బట్ట. చూడండి  ఏదో ఒక చీర కట్టుకోవడం అన్నది అవసరం, పట్టు చీరే కావాలనుకోవడం కోరిక. ఎంత ధనవంతులైనా ఎన్నాళ్ళు కర్చు పెట్టగలరు?

4.తోడు :- భర్తకి భార్య, భార్యకు భర్త ఉంటే వారి అవసరాలన్నీ

తీరుతాయి. భర్తకు ఏదో ఒక భార్య ఉంటే సరిపోతుంది. కానీ మంతే కావాలనుకోవడం కోరిక. అలాగే భార్యకు ఒక భర్త ఉంటే సరిపోతుంది, దానికి మహేష్‌బాబు కావాలనుకోవడం కోరిక అవుతుంది. అదే అవసరాలకు పరిమితం అవుతే ఉన్న వారితోనే సరిపెట్టుకొని ఏ గొడవలు లేకుండా అన్యోన్యంగా ఉంటారు.

అందుచేత అవసరాలకు పరిమితమైన వాడు ఉన్నదానితో సరి పెట్టుకుంటాడు. ఉంటే అనుభవిస్తాడు, లేకపోతే లేదు అని అనుకోడు. అవసరాలకు పరిమితమైతే ఏ ఇబ్బంది లేదు, కోరికలకు బానిసైతేనే ఇబ్బంది.

ఎవరైనా అవసరాలకు పరిమితం అవ్వాలి అంటే కోరికలకు మూలమైన మనసుని అదుపు చేయాలి. నీ మనసుని అదుపు చేసుకోగలిగే ఏకైక మార్గం పత్రి గారు అందించిన "శ్వాస మీద ధ్యాస" ధ్యానం. దంపతులు ఇద్దరు "శ్వాస మీద ధ్యాస" ధ్యానం చేయకపోతే రోజూ గొడవలే! "శ్వాస మీద ధ్యాస" ధ్యానం చేస్తే రోజూ స్వర్గమే!

"శ్వాస మీద ధ్యాస" ధ్యానం చేస్తే మనసుని ఎలా అదుపు చేయగలం? అన్నది తెలుసుకుందాం. అంటే ధ్యానం చేసేటప్పుడు మొదట కళ్ళు మూసుకుంటారు.. కళ్ళు మూయగానే ఆలోచనలు వస్తాయి, ఆలోచించేది మనసు. అలా ఆలోచించే మనసుని శ్వాసను గమనించమని చెబుతారు. అలా రెండు, మూడు శ్వాసలు గమనించగానే మరల ఆలోచనలలోకి వెళుతుంది, మరలా మీరు శ్వాస మీద ఉంచాలి. ఇలా చేయగా, చేయగా ఆలోచనలు తగ్గి, తగ్గి మెల్లిగా ఆలోచనలన్నీ ఆగిపోతాయి.

అంటే మనసు ఎక్కడికి వెళ్ళదు, కాబట్టి మనసు మీ అదుపులో ఉన్నట్టు. ఆ స్థితిలో గంటలు, గంటలు ఉంచగలగాలి అప్పుడు మీ మనసు మీ అదుపులోకి వచ్చినట్టు.

అంటే మూడు గంటలు కూర్చున్నా... చాలా తేలికగా కూర్చో

గలుగుతారు, అలా కూర్చోగలిగితే మనసు మీ అదుపులోకి వచ్చినట్టే!

అలా మనసును అదుపు చేసుకోడానికే ప్రతినెలా ఎంతోమంది భీమవరం వస్తున్నారు. అందుచేత మనసుని పూర్తిగా అదుపు చేయాలి అంటే "శ్వాస మీద ధ్యాస" ధ్యానం తప్ప వేరొక మార్గం లేదు.

అందుకే "మనసుని అదుపు చేసుకున్న వాడు, ప్రపంచాన్ని జయించిన వాడి కంటే కూడా గొప్పవాడు అని అంటారు".

ఇప్పుడు అందరూ మ్యూజిక్ అని, గైడింగ్, కర్మవిపాక అని రకరకాల ధ్యానాలు చేస్తున్నారు. కాని వీటి వల్ల మనసు మీ అదుపులోకి రాదు. అందుచేత కోరికలను అదుపు చేయాలి అంటే మనసుని అదుపు చేయడం ఒక్కటే మార్గం.

మానవులకు అన్ని అవసరాల కంటే 1) కూడు, 2) తోడు అన్నిది చాలా ముఖ్యమైన అవసరాలు.

ఈ రెండు లేకపోతే మానవుడు జీవించలేడు. గూడు లేకపోయినా చెట్టు కింద పడుకుంటాడు. గుడ్డ లేకపోతే ఏ ఆకులో కట్టుకుంటాడు. ఆదిమానవులు గుడ్డలు లేకుండానే బతికారు. బతకడానికి గుడ్డ అవసరం లేదు. కానీ మనం ఆదిమానవులం కాదు ఆధునిక మానవులం. అందుచేత ఆర్థిక పరిస్థితిని బట్టి గుడ్డు సమకూర్చుకోవాలి.

మరి కూడు, తోడు ఎందుకు తప్పనిసరో తెలుసుకుందాం. ఈ సృష్టి చేసినప్పుడు ఆ సృష్టికర్త. ఈ జీవరాశులతో పాటు మానవులను కూడా సృష్టించాడు.

ఈ మానవ శరీరం సృష్టించినప్పుడు శరీరము, శరీరంలో జ్ఞానేంద్రియాలు కర్మేంద్రియాలు సృష్టించాడు. ఈ శరీరం లోపల మన కంటికి కనిపించని 200 క్రియలు కూడా సృష్టించాడు. ఆ క్రియలు కూడా నిత్యం జరుగుతూనే ఉంటాయి. ఆ క్రియలు ఏమిటంటే.. శ్వాసక్రియ, విసర్జన క్రియ, జీర్ణక్రియ, రక్తప్రసరణ క్రియ ఇలాంటివి చాలా ఉన్నాయి.

వాటితో పాటు రెండు రకాల అగ్నులను సృష్టించాడు. అవి జఠరాగ్ని, కామాగ్ని. ఇవి మానవ శరీరంలో అలా ప్రజ్వరిల్లుతూ మానవుని నిత్యం దహిస్తూ ఉంటాయి.

మీరు బయట రగులుతున్న అగ్నినైనా చల్లార్చవచ్చు కానీ ఈ దేహంలో రగిలే ఈ రెండు అగ్నులను చల్లార్చడం చాలా కష్టం. మీరు ఎంత చల్లార్చినా మరల ప్రజ్వరిల్లుతూనే ఉంటాయి.

మానవుడు పుట్టగానే జఠరాగ్ని ప్రజ్వరిల్లుతుంది, ఈడు రాగానే కామాగ్ని ప్రజ్వరిల్లుతుంది. అందుకే పుట్టగానే కూడు కోసం చూస్తాడు, ఈడు రాగానే తోడు కోసం చూస్తాడు. జఠరాగ్ని ప్రజ్వరిల్లితే ఆకలి దహిస్తుంది, కామాగ్ని ప్రజ్వరిల్లితే కోరిక దహిస్తుంది.

కానీ ఈ రెండిటి విషయంలో కూడా అవసరాలకే పరిమితం అవ్వాలి కాని కోరికలకు బానిస కాకూడదు. కోరికలకు బానిసైతే అన్నీ అనర్థాలే! ఉన్న భార్యతో వాడు పరిమితం కాకపోతే వాడు ఎన్నో అనర్థాలు ఎదుర్కోవల్సి వస్తుంది, ఎన్నో గొడవలు, కేసులు, విడాకులు చూస్తున్నాం. ఇవన్నీ అవసరాలకి పరిమితం కాలేదు కాబట్టి జరుగుతున్నాయి.

స్త్రీ లేకుండా పురుషుడి కామాగ్ని చల్లారదు, పురుషుడు లేకుండా స్త్రీ కామాగ్ని చల్లారదు. ఇది సృష్టికర్త చేసిన ఏర్పాటు. ఆయన శరీరం నిలవడానికి జఠరాగ్ని, సృష్టి నడవడానికి కామాగ్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఇది ఒక్క మానవులకే కాదు సమస్త జీవరాశికి ఇవి ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ ఏర్పాటు ఉంది కాబట్టే ఇప్పుడు మీరు భూమ్మీద ఉన్నారు. అందుచేత ఇవి తప్పనిసరి. వీటి విషయంలో అవసరానికి పరిమితం అవుతే ఏ ఇబ్బంది లేదు, కానీ కోరికలకు బానిస అవడం వల్లే భార్యా, భర్తలు మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఎన్నో ఇబ్బందులు కలుగుతున్నాయి.

వీటిని చల్లార్చడం కోసం సంపాదించాలి, ఆ సంపాదించడం కోసం తప్పులు పాపాలు చేస్తున్నారు. తప్పులు, పాపాలు చేయడం వల్ల కష్టాలు, రోగాలు, సమస్యలు, బాధలు, ఇబ్బందులు వస్తున్నాయి. అంటే ఈ రెండిటిని చల్లార్చాలని, వాటి కోసం చేసిన పాపాల వల్లే ఇవన్నీ వస్తాయి.

కోరికలు తీర్చాలని సంపాదించడానికి అడ్డ మార్గాలు, అధర్మ మార్గాలు తొక్కితే ఏమవుతుంది? కష్టాలు, సమస్యలు వస్తాయి. అవి ఎక్కువైతే తట్టుకోలేక పత్రి గారి లాంటి గురువు దగ్గరికి వెళ్ళి ఈ కష్టాల నుంచి బయటపడే మార్గం చెప్పండి అని అడుగుతారు. అప్పుడు పత్రి గారు చెప్తారు నాయనా! ఈ జఠరాగ్ని, కామాగ్ని చల్లార్చలేకపోతున్నావు. ఇవి ఎంత ప్రయత్నించినా చల్లారవు నువ్వు ఈ కష్టాల నుంచి బాధల్లోంచి బయటపడాలి అంటే నువ్వు ఇంకొక అగ్నిని ప్రజ్వరిల్ల చేసుకోవాలి అని చెప్తారు.

అదే జ్ఞానాగ్ని. జ్ఞానాగ్ని ప్రజ్వరిల్ల చేసుకుంటే ఆ జ్ఞానాగ్నిలో నువ్వు చేసిన సమస్త కర్మలన్నీ బూడిద అవుతాయి. నీకు కర్మలే లేకపోతే జన్మే లేదు, జన్మే లేకపోతే ఇంక జటరాగ్ని లేదు కామాగ్ని లేదు, జన్మ ఉంటేనే ఈ రెండు ఉంటాయి.

మరి ఈ జ్ఞానాగ్ని ప్రజ్వలింప చేసుకోవాలి అంటే దానికి “శ్వాస మీద ధ్యాస” పెట్టి ధ్యానం చేయాలి, జ్ఞానవంతమైన పుస్తకాలు చదవాలి, జ్ఞానాన్ని బోధించే వారి సాంగత్యం చేయాలి.

లోకంలో అందరూ దుఃఖంలో ఉన్న వారే, ఆ దుఃఖం నుంచి బయటపడాలంటే “శ్వాస మీద ధ్యాస” ధ్యాన సాధన చేయగా, చేయగా మెల్లిమెల్లిగా జ్ఞానం వస్తుంది. చూడండి గర్భం రాగానే పిల్లాడు పుట్టడు కదా? మెల్లిగా 9 నెలలకి ఎదిగి బయటపడతాడు, పొయ్యి మీద అన్నం పెట్టగానే ఉడికిపోతుందా? అంటే కొంత సమయం పడుతుంది. అలాగే ఒక భీమవరం క్లాసుకు వస్తే మీకు జ్ఞానం వచ్చేస్తుందా? ఎలా వస్తుంది?

అందుచేత మరలా మరలా వస్తూ నేర్చుకోవాలి. ఈ జన్మలో మంచి పునాది వేసుకుంటారు. ఇంకా శ్రద్ధ ఉంటే ఈ జన్మలోనే ఎంతో జ్ఞానం పొందుతారు. వేటినుంచి మీరు శాశ్వతంగా బయటపడాలని వచ్చారో ఆ రెండు రకాల అగ్నులను అంటే జఠరాగ్ని కామాగ్నులను శాశ్వతంగా చల్లార్చాలి. దానికి జ్ఞానాగ్ని ప్రజ్వరిల్ల చెయ్యాలి. మనమందరం ఆ పనే చేస్తున్నాం.

## 2. మాంసాహారం తీసుకోవడం.

ఆహార విషయంలో మీరు శాఖాహారం తీసుకంటే ఏ ఇబ్బంది లేదు. కానీ చాలామంది శాఖాహారంతో సరి పెట్టరు, మాంసాహారం కూడా తీసుకుంటున్నారు.

కానీ మాంసాహారం వల్ల రజోగుణం పెరిగి కోరికలు విజృంభిస్తాయి. వాటిని అణచడం చాలా కష్టం, తీర్చుకోవడం కూడా చాలా కష్టం. ఈ కోరికలే భార్యాభర్తల మధ్య గొడవలకు ముఖ్య కారణం.

మరి ఈ మాంసాహారం ఎందుకు తీసుకుంటున్నారు అంటే ముఖ్యంగా మాంసాహారం అన్నది రుచిగా ఉంటుందని, బలం అనే ఉద్దేశంతో తింటున్నారు. కానీ దాని పరిణామాలు గురించి ఆలోచించట్లేదు.

ఎవరికైనా మాంసాహారం తప్పు మాంసాహారం తింటే రోగాలు వస్తాయి అని చెప్తే ఒప్పుకుంటారా? ఒప్పుకోరు. ఏవేవో కారణాలు చెప్పి దాన్ని సమర్థించుకునే ప్రయత్నం చేస్తారు.

మనసుకి ఏది అలవాటైతే అది మానలేరు, అలాగే మాంసాహారం అలవాటైతే అది మానలేరు.

చాలా కుటుంబంలో గొడవలకి ఇది కూడా ఒక ముఖ్య కారణం. ఎలాగంటే మాంసాహారం అన్నది రజోగుణం. ఎవరైనా ఎటువంటి వాడైనా రజోగుణంలో ఉంటాడు. రజోగుణ లక్షణాలు ఎలా ఉంటాయి అంటే ఆవేశం, కోపం, ఎదుటివాడు చెప్పింది ఒప్పుకోకపోతే పోవడం, నాకే అన్ని తెలుసు

అనుకోవడం రజోగుణ లక్షణం, వీరు కారణం లేకుండానే కోపం తెచ్చు కుంటారు.

భార్యాభర్తలు మాంసాహారం తినడం వల్ల ఇద్దరు రజోగుణంలో ఉండటంవల్ల గొడవలు పడుతూ ఉంటారు. కొంతమంది ఆడవారు మా ఆయనకి ఇష్టమని మాంసాహారం వండి మరీ పెడుతూ ఉంటారు, వాడు శుభ్రంగా తిని గొడవ పడుతాడు. గొడవకు కారణం మాంసాహారం తినడం వల్ల అన్న సంగతి వారికి తెలియదు.

అందుచేతే మీరు గనక గమనిస్తే జీవహింస చేసే ఇళ్ళల్లో గొడవలు ఎక్కువగా ఉంటాయి. శాఖాహార ఇళ్ళల్లో గొడవలు ఉండవా అంటే తక్కువగా ఉంటాయి. శాఖాహారంలో వెల్లుల్లి రజోగుణ ఆహారం, వెల్లుల్లి తినడం వల్ల కోపం, ఆవేశం ఎక్కువగా ఉంటాయి.

అలాగే జీవహింస చేయడం వల్ల ఆ కుటుంబంలో సుఖ, సంతోషాలు లేకపోవడం లాంటివి ఉంటాయి. వాటిని హింసించడం వల్ల తానుకూడా గొడవలు పడుతూ హింస అనుభవిస్తారు.

అంతేకాదు ఏ ఇంట్లో హింస ఎక్కువగా జరుగుతుందో అక్కడ నెగటివ్ వైబ్రేషన్స్ ఏర్పడతాయి. నెగిటివ్ వైబ్రేషన్స్ ఉన్న ఇంట్లో సుఖశాంతులు ఉండవు.

ఈ నెగటివ్ వైబ్రేషన్స్ ఎలా ఏర్పడతాయి అంటే? చనిపోయిన జంతువుల ఆత్మలు యింట్లోనేఉండి ఘోషిస్తూ ఉంటాయి, శాపనార్థాలు పెడుతూ ఉంటాయి. అవే అక్కడ నెగెటివ్ వైబ్రేషన్స్ గా ఏర్పడతాయి. ఇవన్నీ మనకి కనపడకపోవడం వల్ల ఏమీ తెలియదు.

పాజిటివ్ వైబ్రేషన్స్ మంచిని కలిగిస్తే! నెగిటివ్ వైబ్రేషన్స్ అంతా నష్టం కలిగిస్తాయి. చాలామందికి మనిషి చనిపోతేనే అందులోని ఆత్మ దయ్యం అవుతుందని తెలుసు. కానీ అన్ని జీవులలోను ఆత్మ ఉంది, మరి ఇప్పుడు

కోడి చనిపోతే ఆ కోడి శరీరంలోంచి ఆత్మ పైకి వస్తుంది. అప్పుడు ఆ ఆత్మ పై లోకాలకు వెళ్లిపోవాలి కానీ వెళ్ళదు ఎందుకంటే దానిది సహజ మరణం కాదు హత్య.

అందుచేత ఆ కోడి దెయ్యమై ఎవడు చంపాడో వాడింట్లోనే ఉండి నా పిల్లలతో నన్ను ఉండకుండా చేశావు, నువ్వు కూడా శాంతి లేకుండా ఉంటావు అంటూ  శాపనార్థాలు పెడతాయి.

అలాగే ఒక ఫంక్షన్ చేసినా, పెళ్ళి చేసినా కోళ్లను కోస్తారు, మేకలను కోస్తారు. అవన్నీ దయ్యాలై అక్కడే ఉంటాయి. అవేమీ కనపడవు కాబట్టి ఏమీ లేవు అనుకుంటారు. కాని వాటి  శాపనార్థాలన్నీ నెగిటివ్ వైబ్రేషన్స్‌గా ఏర్పడతాయి. అవి ఎంత పెరిగిపోతే వీరికి అంత అశాంతి, వీళ్ళకి తెలియ కుండానే గొడవలు జరుగుతాయి. ఈ విషయాలు లెడ్ బెటర్, అనిబిసెంట్ లాంటివారు థర్డ్‌ఐతో చూసి చెప్పడం జరిగింది.

అనిబిసెంట్  ఒకసారి అమెరికాకు వెళ్ళినప్పుడు ఆ పట్టణంలో ఆకాశమంతా చనిపోయిన జంతువుల ఆత్మలతో నిండిపోయిందట. అలా ఉండడం వల్ల ఆ ప్రాంతంలో ఉన్నటువంటి చిన్న పిల్లలు, చంటి పిల్లలు దడుసుకోవడం లాంటివి జరుగుతూ ఉంటాయని వ్రాశారు.

అంతే కాదు ఈ కర్మ సిద్ధాంతం ప్రకారం ఎలాంటి హింస చేస్తే అలాంటి శిక్ష  అనుభవించాల్సి వస్తుంది. వాటి హింసే మీకొచ్చే రోగాలు, అశాంతి.

ఎవరి జీవితంలోనైనా వచ్చే ప్రతి కష్టానికి గతంలో చేసినటువంటి కర్మలే అని తెలుసుకోవాలి.

చాలామంది మాకేం పాపమూ తెలియదు.మేము అమాయకులం అని అంటారు. ఆ కోళ్ళని మేకలు తినడం పాపం కాదు అనుకుంటారు. అవి మనకు ఆహారం అనుకుంటారు. అది ఘోరమైన పాపం అని సంగతి కూడా

తెలియదు. అందుచేత జీవహింస చెయ్యొద్దు, మాంసాహారభక్షణ మానండి, సంసారం నరకప్రాయం చేసుకోవద్దు అని పత్రీజీ చెప్తారు.

అందుచేత మీరు మనసు యొక్క కోరికలకు బానిస కాకపోతే జీవితంలో అన్నీ లాభాలే. సంసారంలో గొడవలు ఊరికే వస్తాయా?

అందుకే అవసరానికి పరిమితం అవ్వాలి. రొయ్యలు చెరువులు, చేపల చెరువులు వల్ల బాగా డబ్బులు వస్తాయి, కానీ చాలా కుటుంబాలలో గొడవల వల్ల సుఖశాంతులు వుండట్లేదు. అందుచేత జీవహింస కూడా కుటుంబ గొడవలకి ఒక కారణం అని తెలుసుకోవాలి.

## 3.ఎదుటివారిలోని లోపాలు చూడకూడదు, వారిలోని విశిష్టతలను చూడగలగాలి.

ప్రతి ఒక్కరిలో ఏదో ఒక లోపం ఉంటుంది. భర్తలోనైనా సరే భార్యలోనైనా సరే! కాని ఎవరికి వాళ్లు మేమే గొప్పవారము అని అనుకుంటారు.

జీసస్ క్రైస్ట్ ఉన్నప్పుడు అక్కడ ఉన్న ప్రజలు ఒక స్త్రీని రాళ్లతో కొడుతూఉంటే. జీసస్ అక్కడికి వెళ్లి మీలో ఎవరయితే ఏ తప్పు చేయలేదో వాళ్ళు కొట్టండి అన్నారు, అప్పుడు అందరూ రాళ్ళను క్రింద పడేశారు. అంటే జీసస్ ప్రతి ఒక్కరిలోనూ లోపాలు ఉంటాయి అని చెప్పారు.

అందుచేత భార్యాభర్తలు గొడవలు పడకూడదు అంటే? ఎదుటి వారిలోని లోపాలు చూడకూడదు, వారిలోని విశిష్టతలను చూడగలగాలి.

మీరు చూడండి స్త్రీలలోనైనా, పురుషుల్లోనైనా, ఎవరిలోనైనా సరే లోపాలు ఉంటాయి, విశిష్టతలు ఉంటాయి. అది రూపంలో కావచ్చు, గుణాల్లో కావచ్చు. రూపం చూసుకుంటే కొందరు నల్లగా ఉంటారు కానీ వారిలో ఆకర్షణ ఉంటుంది, వాళ్ల జుట్టు బాగుంటుంది, లేకపోతే వాళ్ళ పర్సనాలిటీ బాగుంటుంది. అలాగే తెల్లగా ఉండొచ్చు ఆకారం అస్తవ్యస్తంగా ఉంటుంది, సైజు భారీగా ఉంటుంది, జుట్టు బాగోదు.

భర్త భార్యలోని విశిష్టతలు చూడకుండా లోపాలు చూస్తే రాక్షసిలా ఉంటుంది. కానీ విశిష్టతలు చూస్తే ఆవిడే దేవతలా ఉంటుంది.

అందుచేత భార్య అయినా, భర్త అయినా వారిలోని విశిష్టతల మీద దృష్టి పెడితే ఆ భార్యకి భర్త మన్మధుడు అవుతాడు, ఆ భర్తకి ఆ భార్య రంభ అవుతుంది.

అలాగే రూపంలో ఆవిడ రంభే ఏ లోపం లేదు కానీ గుణం సరిగ్గా ఉండదు. అంటే చెప్పిన మాట వినదు అహంకారంతో ఉంటుంది, ఎప్పుడూ భర్తను అవమానిస్తుంటుంది, గౌరవం ఇవ్వదు తనని తాను చూసుకుని గర్వపడుతూ ఉంటుంది. ఎంత అందంగా ఉన్నా అలాంటి భార్యతో భర్త ఏం సుఖపడతాడు అన్నీ ఇబ్బందులే!

అలాగే భర్త బాగా ఉంటాడు గుణం వచ్చేసరికి శాడిస్ట్ ఇలాంటి భర్తతో ఆ భార్య సుఖపడుతుందా? అంటే సుఖ పడదనే చెప్పాలి. ఎన్నో సంఘటనలు చూస్తున్నాం, అమెరికా అబ్బాయి, మంచి ఉద్యోగం అని పెళ్లి చేసి పంపిస్తే అక్కడ వాడు శాడిస్ట్ అవ్వడం వల్ల భార్యని నరకయాతన పెట్టడం లాంటి రకరకాల కేసులు చూస్తున్నాం.

సరైన తల్లిదండ్రులు అయితే రూపానికి ప్రాముఖ్యత ఇవ్వరు, రూపం కంటే గుణానికి ఎక్కువ ప్రాముఖ్యం ఇస్తారు. ఆ గుణం సరిగ్గా లేకపోతే వాడిలో ఎన్ని గొప్పలు ఉన్నా పెళ్ళి చెయ్యరు.

ఎందుకంటే పెళ్ళి చేయడంతోనే సరిపోదు, తర్వాత గొడవలు రాకుండా చూసుకోవాలి. అందుచేత ప్రతి ఒక్కరిలో విశిష్టతలు ఉంటాయి, లోపాలు ఉంటాయి అని తెలుసుకోవాలి.

అందుచేత భార్య అయినా సరే భర్త అయినా సరే తమ భాగస్వామిలో లోపాల మీద దృష్టి ఉంచకూడదు, విశిష్టతల మీద దృష్టి పెట్టాలి. అందుచేత వచ్చిన భార్యతో సంతృప్తి పడండి. ఇది అర్థం చేసుకుని ఆచరిస్తే మీ సంసార

జీవితం ఎలా మారిపోతుందో చూడండి.

ఎదుటివాడిలో లోపాలు చూస్తున్నంత సేపు నీకు ఎదుటివారు నచ్చరు, వారితో ఇష్టంగా ఉండలేరు. వారిలో మంచి, గొప్పతనం చూస్తే ఎంతో ఇష్టంతో జీవిస్తారు.

భార్యాభర్తలు ఇద్దరూ విశిష్టతలు చూడగలిగితే ఆ సంసారం స్వర్గం అవుతుంది. అంతా మీ చేతుల్లోనే ఉంది. ఈ విషయాలు తెలియక నా భర్త నన్ను బాగా చూసుకునేటట్టు చేయి స్వామి అని ప్రార్థిస్తారు, నీలో లోపాలు పెట్టుకుని, నీ ప్రవర్తన సరిగా లేకపోతే భగవంతుడు ఏమి చేస్తాడు?

ఇప్పుడు చెప్పండి లోపం మీలో ఉందా? దేవుడిలో ఉందా? మీ సంసారాన్ని నరకం చేసుకున్నది మీరే! పత్రి గారు చెప్తారు నీ వాస్తవానికి నీవే సృష్టికర్తవు, అంటే నీ సంసారాన్ని నరకం చేసుకునేది నీవే.

ఎదుటివారిలో లోపాలు చూస్తూ విశిష్టతలు చూడకపోవడం అన్నది భార్య భర్తలు గొడవలు పడటానికి ఇంకొక కారణం. ఈ కారణానికి పరిష్కారం ఏమిటంటే నీకు ఎదుటి వారిలో లోపాలు కనిపిస్తున్నాయి అంటే అర్థం మీలో లోపాలు ఉన్నట్టు లెక్క. ఎటువంటి లోపాలు ఎదుటివారిలో కనిపిస్తున్నాయి అంటే నీలో అటువంటి లోపాలు ఉన్నాయి అని అర్థం.

మీలో ఏ లోపాలు లేకపోతే ఎవరిలోనూ ఏ లోపం కనిపించదు. ఇప్పుడు లోపం ఎవరిలో ఉంది అంటే ఈ మీలోనే కాబట్టి ఆ లోపాన్ని సరి చేసుకోవాల్సింది కూడా మీరే! కాబట్టి మిమ్మల్ని మీరు సరి చేసుకోవాలి.

మీలో దోషాలు ఉంటేనే ఇతరులలో దోషాలు కనిపిస్తాయి అని చెప్పడానికి చిన్న ఉదాహరణ పురాణాలలో చెప్పబడింది. శ్రీకృష్ణుల వారు ఒకసారి ధర్మరాజును, దుర్యోధనుని పిలిచారు. పిలిచి ఏమని చెప్పారంటే ఈ రాజ్యంలో మంచివారైనా ఎవరు ఉన్నారేమో ఒకసారి చూసి రా అని దుర్యోధనుడికి చెప్పారు దుర్యోధనుడు తన రాజ్యమంతా తిరిగి శ్రీకృష్ణుడికి

ఏం చెప్పాడంటే కృష్ణా ఈ రాజ్యం అంతా తిరిగాను ఎక్కడా మంచివాడు నాకు కనపడలేదు. ఏమన్నా కాస్త కూస్తో మంచి ఉంటే నాలోనే ఉంది అని చెప్పాడట.

తర్వాత ధర్మరాజును పిలిచి ఈ రాజ్యంలో ఎవరైనా చెడ్డవాడు ఉన్నారేమో చూసిరా అని చెప్పాడట. ధర్మరాజు మొత్తం రాజ్యం అంతా తిరిగి వచ్చి ఏమని చెప్పాడంటే కృష్ణా రాజ్యమంతా తిరిగాను నాకు అసలు చెడ్డవాడే కనపడలేదు, ఏమైనా కాస్త కూస్తో చెడ్డ ఉంటే అది నాలోనే ఉంది అన్నాడట.

ఇక్కడ దుర్యోధనుడికి మంచివాడు కనపడలేదు, ధర్మరాజుకి చెడ్డవాడు కనపడలేదు. ఎందుచేతనంటే దుర్యోధనుడు లో ఉన్నదంతా చెడ్డ కాబట్టి వాడికి మంచివాడు కనపడలేదు, ధర్మరాజులో ఉన్నదంతా మంచే కాబట్టి ఆయనకు చెడ్డవాడు కనపడలేదు అంటే నీలో ఏది ఉంటే అదే కనబడుతుందని అర్థం చేసుకోవాలి.

ఇప్పుడు చెప్పండి మారవలసింది మీ భాగస్వామా? మీరా? ఇది భార్యకి వర్తిస్తుంది, భర్తకి వర్తిస్తుంది. తను మారకుండా ఎంతసేపు నా భర్తను మార్చు అని దేవుణ్ణి ప్రార్థిస్తారు. ఆ భర్తను మార్చేసినా ఈవిడ మారకపోవడం వల్ల ఆయన మారనట్టుగా కనబడతాడు.

ఈవిడ మారిపోతే దేవుడు మార్చకపోయినా మారిపోతాడు. భార్యలో లోపం కనిపిస్తుంది అంటే లోపం భర్తలో ఉన్నట్టు, భర్తలో లోపం కనిపిస్తుంది అంటే లోపం భార్యలో ఉన్నట్టు.

ఉదా:- ఒక అమ్మాయికి కొత్తగా పెళ్లయింది అక్కడ భర్త బాగా చూసుకుంటున్నాడు అన్నీ బానే ఉంది కానీ ఆవిడ గొడవంతా అత్తగారితోనే వచ్చింది. ఆవిడ రోజు తిడుతూ ఉంటుంది. ఆ గొడవ పెరిగిపోయి కోడలు ఉండలేని పరిస్థితి వచ్చింది. సాధారణంగా అత్తతో గొడవలు ఉన్నవాళ్లు తల్లితో చెప్తారు.

మెల్లిగా ఈ గొడవలు పెరుగుతూ ఉంటే స్నేహితులతో కూడా ఈ విషయాలు చెబుతూ వుంటే! ఆ స్నేహితురాలు ఒక సలహా ఇచ్చింది. ఈ ఊరి చివరన ఒక ఆశ్రమంలో గురువుగారు ఉన్నారు, నువ్వు వెళ్లి ఆయన కాళ్ళ మీద పడితే నీకు ఒక మంచి సలహా ఇస్తాడు అని చెప్పింది.

అప్పుడు ఈవిడ పళ్ళు అన్ని పట్టుకెళ్ళి ఆయన కాళ్ళ మీద పడి తన బాధంతా చెప్పుకుంది. ఉంటే నేనైనా ఉండాలి, లేకపోతే ఆవిడైనా ఉండాలి బాధ భరించలేకపోతున్నాను అని చెప్పింది.

అప్పుడు ఆ గురువుగారు నీ ఉద్దేశం ఏమిటి? అని అడిగితే అత్తను వదిలించుకునే మార్గం చెప్పండి చాలు అంది. అప్పుడు ఆయన ఏమన్నాడు అంటే సరే నీ కోరిక ప్రకారమే ఆవిడ అడ్డు లేకుండా చేస్తాను. ఇప్పుడు ఏ విషమో నీకు ఇచ్చి కాఫీలో కలిపి ఇచ్చావనుకో ఒకసారితోనే వదిలిపోద్ది, కానీ అందరూ నువ్వే చంపేసావు అని అంటారు. అందుచేత నీకు చెడ్డ పేరు రాకుండా ఆవిడ గొడవ వదిలిపోయే మార్గం చెప్తాను అన్నాడు. ఆవిడ చెప్పండి స్వామి నేను దీని కోసమే ఎదురు చూస్తున్నాను అంది.

ఇప్పుడు నేనొక మందు ఇస్తాను రోజు కాఫీలో కలిపి ఇవ్వు రెండు నెలలకి ఆ మందులో ఉన్న పవర్ వల్ల నీ అత్తగారు చనిపోతుంది అని చెప్పాడు. నువ్వు రోజు గొడవ పడుతూ ఇస్తే నీకు చెడ్డ పేరు వస్తుంది కాబట్టి చాలా ప్రేమగా ఇవ్వు, ఆమె చెప్పినవన్నీ చేయి, మంచిగా ఉండు, మంచిగా మాట్లాడు, ఏమన్నా పట్టించుకోకు అన్నాడు. అప్పుడు ఆమె సరే స్వామి అంది.

రెండు నెలలు నటించడానికి ఏముంది అని ఆ మందు తీసుకొని మర్నాడు నుంచి అత్తగారితో ఈమె ప్రవర్తన మారిపోయింది. ఆ కాఫీలో రోజు మందు కలిపి చాలా ప్రేమగా ఇచ్చేది. అలా ఏ పనైనా సరే చేసేది.

మీరెందుకు ఆ పని చేయడం అని చేస్తూ ఉండేది. ఇలా చాలా మంచిగా ఉండడం మొదలు పెట్టింది. పది పదిహేను రోజులు అయ్యేసరికి

అనుకోకుండా అత్తగారిలో మార్పువచ్చింది.

ఈవిడ బాగా చూస్తుంటే అత్తగారిలో మార్పు వచ్చింది. అత్తగారు ఈవిడని కూతురు కంటే ఎక్కువ చూసుకోవడం మొదలుపెట్టింది. ఇలా రెండు నెలలు అయిపోయింది. గురువుగారు ఇచ్చిన మందు అయిపోయింది. అయిపోయేసరికి ఈమెకు చాలా బెంగ పట్టుకుంది. ఏమిటి? ఇంత మంచి అత్తగారిని, రాక్షసి అనుకున్నాను, ఇటువంటి ఆవిడనా నేను చంపేది. నిజంగా ఈమె చచ్చిపోతే నేను ఉండలేను అనుకుంది. ఇద్దరు అంత అన్యోన్యమై పోయారు. ఒకరినొకరు వదిలిపెట్టలేనంత గా అయిపోయారు, అంత మార్పు వచ్చింది. తల్లి లాంటి అత్త చచ్చిపోతే నేను ఉండలేను అని భయమేసి గబగబా గురువుగారు దగ్గరికి పరిగెత్తింది.

ఆయన కాళ్ళ మీద పడి స్వామి నేనింతకు ముందు చెప్పిందంతా తప్పు, మా అత్తగారు రాక్షసి కాదు ఆవిడ దేవత నాకు అర్థం కాక చంపేద్దామను కున్నాను. కానీ మీరు ఏం చేస్తారో తెలియదు ఆ మందు ఆంతా ఇచ్చేసాను రేపో, ఎల్లుండో చనిపోతుంది. కానీ ఆవిడ చావకుండా చూడాలి, ఆవిడ లేకపోతే నేను ఉండలేను అంది. అప్పుడు గురువుగారు అమ్మా నేను ఆవిడకి ఏ మందు ఇవ్వలేదు బలం ముందు ఇచ్చాను. నువ్వేం బెంగ పెట్టుకోకు ఆవిడకి ఏమి అవ్వదు, ఇక నీ జీవితానికి ఏ ఇబ్బంది ఉండదు హాయిగా ఉంటావు అన్నాడు. అప్పుడు కోడలు ఆయన కాళ్ళ మీద పడి అర్థమైంది స్వామి లోపం నాలోనే ఉంది కానీ అత్తగారిలో లేదు అని అంది.

నీ మొగుడు రాక్షసుడిలా కనపడుతున్నాడు అంటే లోపం ఎవరిలో ఉన్నట్టు, అంటే నీలోనే ఉంది అని తెలుసుకోవాలి. నీ పెళ్ళాం రాక్షసిలా కన పడుతుందంటే లోపం నీలోనే అని తెలుసుకోవాలి. అంటే సరి చేసుకోవాల్సింది నిన్నే.

అందుకే **"నచ్చిన భార్య రాకపోయినా వచ్చిన భార్యను నచ్చేటట్టు**

**చేసుకోవాలి అన్నారు పెద్దలు". అలాగే "నచ్చిన భర్త రాకపోయినా వచ్చిన భర్తను నచ్చేటట్టు చేసుకోవాలి",** ఇంతకన్నా వేరే దారి లేదు. ఎవరైనా ఈ పెళ్ళాం నచ్చలేదు అని ఇంకోదాన్ని చేసుకుంటే కొన్నాళ్ళకి అదీ నచ్చదు, నచ్చని వాడికి ఏది నచ్చదు. అందుచేత వచ్చిన భార్యని నచ్చేటట్టు చేసుకోవాలి.

ఇప్పుడు మీకు ఒక సందేహం వస్తుంది నన్ను నేను ఎలా సరి చేసుకోవాలి? అంటే మిమ్మల్ని మీరు సరి చేసుకోవాలి అంటే రెండు పనులు చేయాలి అవి 1."శ్వాస మీద ధ్యాస" ఉంచి తీవ్ర సాధన చేయాలి. 2. సాత్వికమైన శాఖాహారం తీసుకోవాలి. ఈ రెండు పనులు మీరు కొన్ని నెలల పాటు చేస్తే ప్రతి ఒక్కరిలోనూ మార్పు వస్తుంది, డౌట్ లేదు. దానికి "శ్వాస మీద ధ్యాస" తప్ప ఇంక ఏ ధ్యానం చేసినా మార్పు రాదు.

లోపాలు ఎదుటివారిలో లేవు లోపాలన్నీ మీలోనే ఉన్నాయి సరి చేసుకోవాల్సింది, సరి కావలసిది ఎదుటివాడు కాదు, సరి చేసుకోవాల్సింది మిమ్మల్నే. అందుకే ఇద్దరూ కలిసి ధ్యానం చేస్తే ఆ సంసారం స్వర్గం అవుతుంది.

## 4."ఇద్దరి మానసిక స్థితులు ఒకే రకంగా ఉండాలి".

చూడండి చాలా సంసారాలలో భార్యాభర్తలు గొడవలు పడుతూ ఉంటారు, ఆ గొడవ తారస్థాయికి చేరిపోతుంది. ఆ బాధలు భరించలేక స్త్రీ పుట్టింటికి వెళ్ళిపోతుంది, ఎందుచేతంటే స్త్రీకి రెండు బలహీనతలు ఉన్నాయి.

1. పురుషుడు కంటే స్త్రీ శారీరకంగా బలహీనంగా ఉంటుంది.

2. స్త్రీకి ఆర్థిక స్వాతంత్రం ఉండదు. ఈ రోజుల్లో కొంచెం మార్పువచ్చిందనుకోండి.

ఈ రెండు కారణాల రీత్యా ఆవిడ అక్కడ ఉండలేక పుట్టింటికి వెళ్తుంది. పుట్టింటికి వెళ్తే ఆ తల్లిదండ్రులు గొడవలు అన్నవి భార్యాభర్తల మధ్య సహజం, సర్దుకుపోవాలి అని నచ్చచెప్పి పంపిస్తారు.

రెండు రోజులు ఉన్న తర్వాత మళ్ళా గొడవలు పెరుగుతాయి. అప్పుడు మళ్ళా పుట్టింటికి వెళ్ళి పోతుంది. పుట్టింటి వాళ్ళు పెద్దమనుషుల ద్వారా రాజీ చేస్తారు.

ఎంత రాజీ చేసినా, ఎంత కలుపుదామని చూసినా అది కూడా కొన్ని రోజులే. మళ్ళాగొడవలు పడి పుట్టింటికి వచ్చేస్తుంది, ఇంక ఏమీ చేయలేక విడాకులు తీసుకోమని చెప్తారు.. విడాకులు తీసుకోవచ్చు కానీ అది అంత తేలికఅయిన విషయం కాదు.

కారణం పిల్లలు ఉంటారు, స్త్రీ బయటకు వస్తే ఆర్థిక ఇబ్బందులు ఏర్పడతాయి. అంతేకాదు ఎంత తల్లిదండ్రుల ఇంటికి వచ్చినా అక్కడకూడా ఉండటం చాలా కష్టం. ఇంట్లో వాళ్ళ సూటి పోటీ మాటలు, వాళ్లతో పడకపోవడం వల్ల ఉండటం కష్టం అవుతుంది.

ఇలాంటి పరిస్థితిలో వాళ్ళిద్దరిని కలపాలంటే ఒక మార్గం ఉంది. ఎందుచేతనంటే? అందరూ వారిద్దరి శరీరాలను కలపాలని ప్రయత్నిస్తున్నారు, కాని తేడా శరీరాల దగ్గర లేదు, తేడా అన్నది మనసు దగ్గర వుంది.

అందుకే శరీరాలని ఎంత కలుపుదామని ప్రయత్నించినా మనసులు కలవకపోవడం వల్ల మళ్ళీ విడిపోవలసి వస్తుంది. అందుచేత మనసులు కలిస్తే ఇద్దరు ఒకటవుతారు, మనసులు కలవకపోతే ఒకటవ్వరు. చూడండి నూనెను, నీళ్ళను ఎవరైనా కలపగలరా? అంటే? నూనెను నూనెతో కలపచ్చు, నీళ్ళను నీళ్ళతో కలపచ్చు, కాని భిన్నంగా ఉన్న వాటిని కలపటం ఎవరి తరం కాదు.

అలాగే వారిద్దరి మనసులు ఇంత భిన్నంగా ఉంటే ఎక్కడ కలుస్తారు? కాని వారి ఇద్దరి మానసిక స్థితులు ఒకే రకంగా ఉంటే కలుస్తారు.

దానికి ఒక్కటే మార్గం. అదే “శ్వాస మీద ధ్యాస” ధ్యానం. అందుచేత ఇద్దరూ హాయిగా కూర్చుని “శ్వాస మీద ధ్యాస” ధ్యానం చెయ్యాలి. అలా

చేయగా, చేయగా ఆలోచనలన్నీ ఖాళీ అవుతాయి. అప్పుడు అపారమైన శక్తి లభిస్తుంది, శక్తి పెరిగే కొద్దీ మనసు శుద్ధి అవుతుంది, మనసు శుద్ధి అయ్యే కొద్ది గుణం మారుతుంది. అలా ఇద్దరి గుణాలు ఒకే స్థితికి వస్తాయి. అప్పుడు వాళ్ళకు తెలియకుండానే వాళ్ళు కలిసి పోతారు. అలా ఇద్దరు ధ్యానం చేస్తూ ఉంటే ఎప్పటికీ వారిద్దరి మధ్య విభేదాలు రావు ఇద్దరూ కలిసిమెలిసి ఉంటారు.

అందుకే ధ్యానంలోకి వచ్చిన వారిని చాలామంది అంటూ ఉంటారు, ఏంటి నీవు ఇలా మారిపోయావు? ఇదివరకిటికి ఇప్పటికి నీకు అసలు సంబంధం లేదు అంటారు.

ఇక్కడ మనసు గురించి కొంచెం తెలుసుకుందాం. ప్రతి ఒక్కరి మనసు నాలుగు రకాల గుణాలతో ఉంటుంది.

1. తమోగుణం, 2. రజోగుణం, 3. సాత్విక గుణం, 4. నిర్గుణం.

ఇలా ప్రతి ఒక్కరూ ఈ నాలుగిట్లో ఏదో ఒక గుణంలో ఉంటారు. ఆ గుణానికి తగ్గట్టు వారి ప్రవర్తన ఉంటుంది. తమోగుణంలో ఉంటే వారి అలవాట్లు, అభిరుచులు, ఇష్టాలు, ప్రవర్తన, మాటలు, ఆలోచన విధానం ఒకరకంగా ఉంటుంది.

రజోగుణంలో ఉన్న వారికి ఇంకొక రకంగా ఉంటుంది. అలాగే సాత్విక గుణంలో ఉంటే ఇంకా మారిపోతాయి. సహజంగా మానవులు పైకి చూడటానికి ఒకేలాగా ఉన్నా వారి ప్రవర్తన రకరకాలుగా ఉంటుంది.

ఒకరు మాట్లాడే మాటకి, ఇంకొకరి మాట్లాడే మాటకి సంబంధమే ఉండదు. ఒకడు చేసే పనులకు, ఇంకొకరు చేసే పనులకు సంబంధమే ఉండదు. ఒకడి అలవాట్లకి, ఇంకొకడి అలవాట్లకి సంబంధమే ఉండదు. అలాగే ఒకడు శాంతంగా ఉంటాడు, ఇంకొకడు కోపంగా ఉంటాడు. ఒకడు స్వార్థంతో ఉంటాడు, ఇంకొకడు నిస్వార్థంతో ఉంటాడు, ఒకడు దోచుకుంటాడు, ఇంకొకడు పంచుతాడు, ఒకడు అందరిని ఏడిపిస్తే ఇంకొకడు అందరిని ఆనందింపచేస్తారు. ఒకడు హింస చేస్తే ఇంకొకడు రక్షిస్తాడు.

ఆ జీవుల్ని హింసించేవాడు ఒకడైతే ఆ జీవుల్ని ప్రేమించేవాడు ఇంకొకడు,  ఇన్ని రకాలుగా ఉన్నా అందరూ మానవులే. ఎందుకు ఇన్ని రకాల ప్రవర్తన అంటే దానికి కారణం మనసు యొక్క గుణం.

చూడండి భార్య తమోగుణంలో ఉండి భర్త సాత్విక గుణంలో ఉంటే ఎక్కడ కలుస్తారు? భర్త రజోగుణంలో ఉండి భార్య సాత్వికంలో ఉంటే ఎలా కలుస్తారు? అందుకే ఒకరి మాటకి ఇంకొకరి మాటకి సంబంధం ఉండదు, భార్య ఒకటంటే భర్త ఇంకొకటి అంటాడు. భార్య సాత్విక గుణంలో ఉంటే ధ్యానం చేద్దాం, మంచి పనులు చేద్దాం, అందరికీ ఉపకారం చేద్దామని అంటుంది.

భర్త రజోగుణంలో ఉంటే ధ్యానం వద్దు అంటాడు, భార్య చెప్పిన పనులకు ఒప్పుకోడు. అలా ఇద్దరికీ గొడవలు వస్తాయి.

అదే ఇద్దరు సాత్విక గుణంలో ఉంటే భర్త చెప్పింది భార్య  వింటుంది, భార్య చెప్పింది భర్త వింటాడు. ఇంక గొడవలెక్కడ ఉంటాయి?

అలా ఇద్దరూ సాత్విక గుణంలో ఉన్నా, లేకపోతే ఇద్దరూ రజోగుణంలో ఉన్నా లేకపోతే ఇద్దరూ తమో గుణంలో ఉన్నా ఏ గొడవలు ఉండవు. అంటే ఇద్దరి మానసిక స్థితులు ఒకే విధంగా ఉంటే ఏ గొడవలు ఉండవు.

## 5. "ప్రేమ సహజ గుణం కావాలి"

సహజంగా అందరూ చూపించేది కండిషనల్ ప్రేమ. కానీ కండీషనల్ ప్రేమ అన్ కండీషనల్ ప్రేమగా మారాలి. కండిషనల్ ప్రేమ అంటే భార్య కాబట్టి ప్రేమిస్తాడు, భర్త కాబట్టి ప్రేమిస్తుంది, కొడుకు కాబట్టి ప్రేమిస్తాడు. కానీ ప్రక్కవాడి కొడుకును ప్రేమిస్తాడా? అంటే ప్రేమించడు. ఎందుకంటే తన వాళ్ళు కారు కాబట్టి. అది కండిషనల్ ప్రేమ. అందరినీ ప్రేమిస్తే అది అన్ కండీషనల్ ప్రేమ అంటారు, అది సహజ గుణం.

పత్రి గారు అందర్నీ ఇష్టపడతాడు, అందరినీ ప్రేమిస్తాడు ఆయనకు ఉన్న ప్రేమ అన్‌కండిషనల్. పత్రి గారిని ఎవరో ఒక ప్రశ్న అడిగారు. ఏమండీ మన మాస్టర్లు అందరికీ ఒకరంటే ఒకరికి పడదు, వాడు వీడిని విమర్శిస్తాడు, వీడు వాడిని విమర్శిస్తాడు, కానీ మిమ్మల్ని అందరూ ఇష్టపడతారు. ఏమిటండీ మీ దగ్గర ఉన్న రహస్యం అని అడిగారు. పత్రి గారు ఏమని చెప్పారంటే ఏమీ లేదయ్యా  నేను అందర్నీ ఇష్టపడతాను కాబట్టి అందరూ నన్ను ఇష్టపడతారు అని అన్నారు.

అంటే మిమ్మల్ని అందరూ ఇష్టపడాలి అంటే మీరు అందర్నీ ఇష్టపడాలి, అప్పుడే అందరూ మిమ్మల్ని ఇష్టపడతారు. మీరు అందర్నీ ఇష్టపడకుండా మిమ్మల్ని ఎవరు ఇష్టపడతారు. ఆయన అందర్నీ ప్రేమిస్తారు ఆయనది అన్ కండీషనల్ లవ్.

ఎంత అన్ కండిషనల్ అంటే శత్రువుని కూడా ప్రేమిస్తారు, ఆయనను విమర్శించే వారిని కూడా ప్రేమిస్తారు.  ఆయనకు శత్రువు ఇష్టమే, మిత్రుడు ఇష్టమే. ఆ స్థాయిలో ఉన్నాడు. ఆయన ఏ స్థాయిలో ఉన్నాడు అంటే “అంతా నేనే – నేనే అంతా!”

శ్రీకృష్ణ భగవాన్ చెప్పారు కదా? అన్నిట్లో ఉన్నది నేనే ఇక వేరేవాడు ఎవడున్నాడు? ఆయనకు దుర్యోధనుడు అన్నా ఇష్టమే, కానీ దుర్యోధనుడికే కృష్ణుడు అంటే ఇష్టం లేదు.

మీరు అందరినీ ప్రేమిస్తారా? అందరినీ ఒకేలాగా చూస్తారా? అంటే చూడరు. ఆఖరికి భర్త అయినా, సరే పెళ్ళాం చెప్పినట్టుగా నడుచుకుంటే పెళ్ళాం ఇష్టపడుతుంది. అలాగే భర్త చెప్పినట్టు పెళ్ళాం ఉండకపోతే పెళ్ళాం అంటే భర్తకు ఇష్టం ఉండదు.

ఊరికే పైకి అంటారు నువ్వంటే నాకు చాలా ప్రేమ అని. కాని అదే కండీషనల్ ప్రేమ. ఆ భార్యతో అవసరం భర్తకు ఉంది కాబట్టి ఆ ప్రేమ చూపిస్తున్నాడు. అలాగే భర్త అవసరం భార్యకు ఉంది కాబట్టి ఆవిడ ప్రేమ

చూపిస్తుంది. అలా ఒకరి అవసరాలు మరొకరు తీరుస్తున్నారు. అంటే భర్తకి భార్య, భార్యకు భర్త అవసరం.

కానీ భార్యాభర్తలు గొడవలు పడకూడదు అంటే ప్రేమ సహజ గుణం కావాలి. మనం తెలుసుకున్న ఈ ఐదు ఉండవలసిందే వీటిలో ఏది లోపించినా ఎంతో కొంత తేడా వస్తుంది. ఈ ఐదు ఉంటే సంసారం స్వర్గం అవుతుంది.

ఈ ఐదు లక్షణాలు కలిగి ఉంటే కనుక ఇల్లే ఇలలో స్వర్గం, లేకపోతే ఇల్లే ఇలలో నరకం. ప్రేమ సహజ గుణం కాకపోతే భార్యాభర్తలే కాదు పిల్లల మధ్య కూడా రిలేషన్ ఉండదు.

చూడండి చాలా కొద్ది సంసారాలలో ముసలి వాళ్ళు అయిన తల్లిదండ్రులని పిల్లలు ప్రేమగా చూస్తున్నారు, కాని చాలా సంసారాలలో అలా ఉండదు.

చాలామంది ఒక వయసు వచ్చాక గుడికి వెళ్ళినా, చర్చికి వెళ్ళినా ఏమని ప్రార్థిస్తారంటే నా జీవితం ఇలా వెళ్ళిపోయేటట్టు చూడు స్వామి, నా పనులు నేను చేసుకుంటూ వెళ్ళిపోయేటట్టు చూడు స్వామి, ఎవరి మీద ఆధారపడకుండా, ఎవరితో చేయించుకోకుండా ఉండేటట్టు చూడు స్వామి అని ప్రార్థిస్తారు.

అందుచేత భార్యాభర్తల మధ్య కాదు పిల్లలలో కూడా ఈ సమస్య వుంది. తల్లి తల్లిదండ్రులు పిల్లల కోసం తమ సమస్తము అర్పిస్తారు, కానీ పిల్లలు తల్లిదండ్రులని వృద్ధాశ్రమంలో చేర్పిస్తున్నారు.

ఎందుకొచ్చింది ఈ పరిస్థితి అంటే ప్రేమ సహజ గుణం కాలేదు కాబట్టి. పిల్లలు తల్లిదండ్రులను చూడకపోయినా, భార్య భర్తను చూడకపోయినా, భర్త భార్యను చూడకపోయినా, గొడవలు పడుతున్నా కారణం ప్రేమ సహజ గుణం కాకపోవడం వల్ల.

నిజంగా చూస్తే ఆ పిల్లలు వీళ్ళను చూడకపోవడానికి ముఖ్య

కారణం తల్లిదండ్రులే! ఒక రకంగా వారి వేలుతో వారి కన్నే పొడుచుకున్నట్టు ఉంటుంది. మీరు చూడండి పిల్లలు అంటే ఎవరికైనా ఇష్టమే.

తల్లిదండ్రులు ఏం చేస్తారంటే వాళ్ళ పిల్లలు చాలా పుష్టిగా, బలంగా ఉండాలని పాలు త్రాగే వయసు నుంచే మాంసాహారం అలవాటు చేస్తారు. సహజంగా పండగ వచ్చినా, ఇంటికి ఎవరైనా చుట్టం వచ్చినా, ఒక ఫంక్షన్ వచ్చినా ఆ ఇంట్లో కోడిని పట్టి రాక్షసుల్లా కోస్తారు. అంత దారుణంగా కోస్తూ ఉంటే ఆ కోడి గిలగిలా కొట్టుకుంటుంది. అదే సమయంలో వారి చిన్న పిల్లవాడు ఆ దృశ్యం చూడలేడు. భయపడి అరుస్తాడు, అప్పుడు ఆ తల్లి తండ్రులు ఆ పిల్లవాడిని ఇంట్లోకి వెళ్ళ మంటారు, లేదా తీసుకుని వెళతారు.

ఇలా జరుగుతూ ఉంటే ఆ పిల్లవాడు కొన్నాళ్ళకు పెరిగి పెద్దవాడు అవుతాడు. అలా చూస్తూ ఉండడం వల్ల వాడికి ఇది అలవాటైపోతుంది. కొన్నాళ్ళు పోయాక వాడేమంటాడంటే అమ్మా నువ్వు తప్పుకో నేనే కోస్తాను అని, తానే ఆ కోడిని కోయడం జరుగుతుంది. అంటే మొదట్లో భయపడిన వాడు మెల్లిగా అలవాటు పడిపోయాడు. అలా వాడిలో రాక్షస లక్షణాలు అలవాటై పోతాయి.

అందుచేత అన్నిటినీ ప్రేమించాలి, ప్రతి జీవిని ప్రేమించాలి అని తల్లి, తండ్రులు చిన్ననాటినుంచి నేర్పించాలి, కాని హింసను నేర్పిస్తున్నారు. ఎప్పుడైతే ఆ కోడి హింస పడుతున్నా వీడిలో స్పందన కలగట్లేదో! వాడి తల్లి, తండ్రులకు ముసలితనం వచ్చాక వాళ్ళు బాధ పడుతున్నా పిల్లలు పట్టించుకోరు.

ఎలాగైతే పిల్లలు కోడి పట్ల ప్రవర్తిస్తారో అదే రకంగా ముసలి తల్లిదండ్రుల పట్ల ప్రవర్తిస్తారు. ఏంట్రా నేను ఇన్ని బాధలు పడుతుంటే నీకు కనీసం జాలి కలగడం లేదు అంటారు. కాని ఆ జాలి గుండెను రాక్షస గుండెలా తయారు చేసింది తల్లిదండ్రులే కదా?

ఆ తల్లి తండ్రులు అన్నిటినీ ప్రేమించమని చిన్ననాటి నుండి నేర్పించి ఉంటే! ముసలి వయస్సు వచ్చిన తల్లి తండ్రులను ఎందుకు ప్రేమించరు?

అందుచేత ఇక్కడి నుంచైనా పిల్లల్ని ఎలా పెంచాలో అర్థం చేసుకోండి. మీలో సహజమైన ప్రేమ ఉంటే వారిని సహజమైన ప్రేమ కలవారిగా తయారు చేస్తారు. మీలో లేకపోతే వారిని ఎలా తయారు చేస్తారు, ఏది నేర్పారో అలాగే ప్రవర్తిస్తారు. అలాగే భార్యాభర్తల మధ్య వీళ్ళు అడిగింది ఇస్తే ఇష్టం, కాదంటే కష్టం. అది స్త్రీ అయినా పురుషుడైన, ఆ ప్రేమ సహజ గుణం అవ్వాలి.

అది పత్రి గారి దగ్గర మనం చూస్తాం. చూడండి 2013లో టీవీ9 వాడు పత్రి గారిని ఘోరంగా అవమానించాడు. అవమానిస్తే మన మాస్టర్ లందరూ చాలా ఆవేశంతో ఊగిపోయారు, వాడి సంగతి మేము చూసుకుంటాం, మీరు ఊ అనండి అని. కానీ పత్రిగారు ఏమీ చేయొద్దు వాడు అజ్ఞానంతో అలా ప్రవర్తిస్తున్నాడు దానికి మనం ప్రతిగా ఏమి స్పందించాల్సిన అవసరం లేదు. వాడు చేసే దానికి ప్రకృతి స్పందిస్తుంది. మనం కాస్త కామ్ అయిపోవడమే అన్నారు. ఆయనకు తెలుసు అందరూ ఆత్మలేగా; అన్నిట్లో ఉన్న ఆత్మలు ఒకటేగా; అహం బ్రహ్మోస్మి అన్న సత్యాన్ని అనుభవంలోకి తెచ్చుకున్న వాడు ఆయన.

నేనే ఆ బ్రహ్మను, నేనే ఆ దైవాన్ని అన్నది అనుభవంలోకి తెచ్చుకున్నాడు. అంతేకాదు "తత్వమసి" అన్న వేదాల్లో ఉన్నటువంటి వాక్యం... నేను ఏదైతే అయి ఉన్నానో, నీవు అదే అయి ఉన్నావు. అంటే ఇద్దరూ ఒక్కటే. మరి ఇద్దరూ ఒకటే అయినప్పుడు వాడిని హింసిస్తే తనని తాను హింసించుకున్నట్టే కదా?

మరి ఎవరు హింసిస్తారు అంటే నేను వేరు, వాడు వేరు అన్న భావంలో ఉన్నవాడు. ఒకటే అన్న భావనలో ఉంటే ఎవరినీ హింసించడు, మనమందరము ఆ స్థాయికి రావాలని పత్రి గారు చెప్పారు.

ఎవరైతే "శ్వాస మీద ధ్యాస" తీవ్రంగా చేస్తారో వారు ఆ స్థితికి చేరుకుంటారు. అంతా ఒకటే అన్న స్థితికి వస్తే నువ్వు దేవుడివే. వేరువేరు అనే దృష్టిలో ఉంటే నువ్వు దేవుడివి కాదు.

ఇప్పుడు మీరంతా దేహ స్థితిలో ఉన్నారు. దేహస్తితి అంటే దేహమే నేను అనుకోవడం. నేను స్త్రీని, వాడు పురుషుడు, వాడు డబ్బున్న వాడు వీడు పేదవాడు, వాడు అడుక్కునేవాడు వీడు గొప్పవాడు, ఈ తేడాలన్నీ కనిపిస్తున్నాయి అంటే దేహాన్ని చూస్తున్నారు కాబట్టి.

అంటే మీరు దేహ స్థితిలో ఉన్నట్టే! "శ్వాస మీద ధ్యాస" ధ్యాన సాధన తీవ్రంగా కొన్ని నెలల పాటు చేస్తే దేహ స్థితి నుంచి మనోస్థితికి వెళ్తారు. ఇంకా కొన్ని నెలపాటు తీవ్ర సాధన చేస్తే మనోస్థితి నుంచి బుద్ధి స్థితికి వస్తారు. అదే రకంగా కొన్ని సంవత్సరాలు పాటు చేస్తే ఆత్మస్థితికి వస్తారు.

ఇక్కడ మీకు ఏం అర్థమవుతుంది అంటే "అంతా నేనే– నేనే అంతా" అన్నది అర్థమవుతుంది. పత్రి గారు ఏం చెప్పారంటే ధ్యానంలో పరాకాష్ట అంటే "నేనే అంతా – అంతా నేనే"అన్నది అనుభవంలోకి తెచ్చుకోవడమే అన్నారు. ఇంకా ఆ స్థితికి రాకపోతే చేయవలసిన సాధన చాలా ఉంది అని తెలుసుకోవాలి.

ప్రేమ సహజ గుణం అయితే అందరిని ప్రేమించేవాడు పెళ్ళాన్ని ప్రేమించడా? అందర్నీ ప్రేమించే ఆవిడ భర్తను ప్రేమించదా? అదే సత్య సాయి బాబా వారు చెబుతారు "ప్రేమ– సేవ" రెండు ఆచరించమని చెప్తారు, అందర్నీ ప్రేమించు అని చెప్తారు, ఆ స్థాయికి రావాలి.

అందుచేత 'ధ్యానం' చేసే కొద్ది మీలో ఈ లక్షణాలు పెరుగుతాయి. ఏ ఐదు రకాల లోపాలు చెప్పుకున్నామో! అవన్నీ మెల్లి మెల్లిగా పోతాయి.

అప్పుడు మీ సంసారం స్వర్గం అయిపోతుంది, ఈ లోపాలు ఉంటే గొడవలే ఉంటాయి, ఆ లోపాలు లేకపోతే ఏ గొడవ వుండదు.

అందుకే భార్యాభర్తలు ఇద్దరూ ధ్యానం చేయాలి. ధ్యానం చేసే కొద్ది మీ శక్తి పెరిగి మీ వైబ్రేషన్స్ మారిపోతాయి, మీరు చేసే సాధన యొక్క తీవ్రతను బట్టి కచ్చితంగా మార్పు వస్తుంది.

# "దిగజారి ప్రవర్తించకూడదు"

మానవుడు ఎందుకు దిగజారి ప్రవర్తిస్తున్నాడు? మానవుడు దిగజారి ప్రవర్తించడానికి కారణం" మనసే."

ఎందుచేతనంటే మానవుడికి బుద్ధి ఉన్నా కూడా బుద్ధి లేనివాడిలా దిగజారి ప్రవర్తిస్తూ ఉంటాడు. మానవుడై ఉండి కూడా మానవుడిలా కాక దిగజారి ప్రవర్తిస్తూ ఉంటే, తన క్రింది స్థాయిలా ప్రవర్తిస్తూ ఉంటే చూసేవారికి చాలా "వెకిలిగా, అసహ్యంగా" కనిపిస్తుంది.

ఎందుచేతనంటే ఒక జంతువులా ప్రవర్తించాడు అనుకోండి. మరి మానవుడు జంతువుల కంటే గొప్పవాడే కదా. గొప్పవాడై ఉండి జంతువులా వాడి ప్రవర్తన ఉంటే గనుక వాడి ప్రవర్తన దిగజారినట్టే. అటువంటి ప్రవర్తన చూసేవారికి చాలా వెకిలిగా ఉంటుంది, అసహ్యంగా కూడా కనిపిస్తుంది.

అటువంటి సందర్భాల్లో అలా ప్రవర్తిస్తున్నప్పుడు పెద్దవాళ్ళు వాళ్ళని ఆ జంతువులతో పోల్చి తిడుతూ ఉంటారు, విమర్శిస్తూ ఉంటారు. ఏంట్రా? నీ ప్రవర్తన ఇలా ఉందిఅంటారు!

ఎందుచేతనంటే మానవుడై ఉండి కూడా మానవుడిలా కాక దిగజారి ప్రవర్తిస్తూ ఉంటే అంటే తన క్రింది స్థాయి జీవుల్లా ప్రవర్తిస్తూ ఉంటే చూసేవారు మరి నిజంగా కూడా అసహ్యించుకుంటారు.

సృష్టిలో "84 లక్షలు రకాల జీవరాశులు" ఉన్నాయి. ఒకటి రెండు కాదు, లక్షల రకాల జీవులు. మీరు ఒక సముద్రపు జీవులనే చూస్తే ఎన్ని ఉంటాయో ఆలోచించండి. మనం డిస్కవరీ ఛానల్ కానీ, యానిమల్ ప్లానెట్ కానీ ఇలాగే కొన్ని ఛానల్స్ ఉన్నాయి. అవి చూస్తూ ఉంటే ఎన్ని రకాలైనటువంటి జీవరాశుల్ని చూపిస్తూ ఉంటారో!

అలాగే మన చుట్టూనే ఎన్నో రకాలు ఉన్నాయి. చీమ, దోమ, బొద్దింక, ఎలుక, తొండ, బల్లి ఇలాగా ఎన్నో ఉన్నాయి. మరి మనకి

సముద్రంలో కనిపించనటువంటి ఎన్నో రకాలు ఉన్నాయి. అలాంటివి 84 లక్షలు ఒక్కొక్క రకంలోనే కొన్ని కోటాను కోట్లు ఉంటాయి.

ఒక చీమని తీసుకోండి, ఒక దోమను తీసుకోండి. అందులో ఎన్ని రకాలుగా మరి ఎన్నేసి జీవులు ఉన్నాయి. ఒక్కొక్కచోటే తెల్లారేసరికి కొన్ని లక్షలు కాదు, కోట్లు చనిపోయి ఉంటాయి. అలా చీకటి పడేసరికి లక్షలు కోట్లు పుడుతూ ఉంటాయి అంటే ఎన్ని ఉంటాయో ఒకసారి మనం చూడొచ్చు.

అలాగే మరి జంతువుల్లో ఎన్ని రకాలు, పక్షుల్లో ఎన్ని రకాలు, క్రిమి కీటకాల్లో ఎన్ని రకాలు, వృక్షజాతిలో ఎన్ని రకాలు ఉంటాయి. ఇలాగా 84 లక్షల జీవరాశులు. ఇన్ని రకాలు ఉన్నా కూడా వాటన్నిటికంటే "మానవుడే చాలా ఉన్నతమైనవాడు."

ఎందుచేతంటే మానవ జన్మే అన్నిటికంటే ఉన్నతమైన జన్మ. కారణం ఈ సృష్టిలో ఉన్న జాతుల్ని ఇలా విడదీశారు. "వృక్ష జాతి అని, క్రిమి కీటక జాతి అని, మత్స్య జాతి అని, పక్షి జాతి అని, జంతు జాతి అని, మానవ జాతి అని" ఇలా విభజించారు. ఒక్కో దాంట్లో కోటాను కోట్లు ఉంటాయి.

ఈ వృక్షజాతి "ఏకభూత తత్వం"తో అంటే నీటితో సృష్టింప బడ్డాయి. అలాగే క్రిమి కీటక జాతి "ద్విభూత తత్వంతో" అంటే భూమి, నీరు ఈ రెండు భూత తత్వాలతో సృష్టి చేయబడ్డాయి.

అలాగే పక్షి జాతి "త్రిభూత తత్వంతో" అంటే మూడు భూతాలు అంటే నీరు, అగ్ని, వాయువు వీటితో సృష్టింపబడ్డాయి.

అలాగే జంతువులు "నాలుగు భూతతత్వాలు" అంటే భూమి, నీరు, అగ్ని, వాయువుతో సృష్టి చేయబడ్డాయి.

కానీ మానవజాతి మటుకు "ఐదు భూత తత్వాలు"తో అంటే సృష్టిలో ఉన్నటువంటి పంచభూతాలు అంటే ఐదు భూతాలు అంటే భూమి, నీరు, అగ్ని, వాయువు, ఆకాశంతో సృష్టి చేయబడ్డాయి. అందుకే మానవ శరీరాన్ని పాంచ భౌతికము అంటారు.

అంటే మానవుడికి అదనంగా ఆకాశత్వం ఇవ్వబడింది. అందుచేత ఏ జాతికి ఇవ్వబడనటువంటి "మనసు, బుద్ధి" మానవునికి ఇవ్వబడ్డాయి. దానివల్ల మానవుడికి ఆలోచించే శక్తి, బుద్ధిని ఉపయోగించే శక్తి మానవునికి ఉన్నాయి.

అందుచేత 84 లక్షల జీవుల్లో మానవుడు ఎంత గొప్పవాడో మనం అర్థం చేసుకోవచ్చు. 84 లక్షల రకాల జీవుల కంటే కూడా ఎంతో ఉన్నతమైన మానవుడు ఇంకా ఉన్నతంగా ప్రవర్తించాలి. ఉన్నతమైన స్థితికి ఎదగాలి అంటే ఈ మానవుడే కనుక కృషి చేస్తే, కష్టపడితే, ధ్యానం చేస్తే, కొన్ని నియమాలు పాటిస్తే "మహాత్ముడు అవుతాడు," ఇంకా కృషి చేస్తే "పరమాత్ముడే" అవుతాడు, అప్పుడు వాడిని దేవుడు అని పిలుస్తారు.

అలా మానవుల్లో ఎంతో మందిని దేవుళ్ళు అని పిలిచే వాళ్ళు కూడా ఉన్నారు. మరి వాళ్ళు దేహం వదిలిపెట్టి వెళ్ళిపోయినా కూడా వాళ్ళకి గుళ్ళు కట్టి ఆరాధిస్తూ ఉంటారు. అంత స్థాయికి ఎదుగుతారు అంటే ఒక మానవుడు దేవుడిగా ఎదగగలగడు అన్నది దాన్ని బట్టి వాళ్ళని చూస్తే మనకు అర్థమవుతుంది.

అందుకే మీరు చూడండి. ఏ దేవుడైనా సరే ఒకప్పుడు ఒక తల్లి గర్భంలో జన్మ తీసుకొని భూమి మీదకి వచ్చిన వాళ్ళే. ఎవరైనా సరే ఏమీ లేకుండా ఆ పరలోకంలోకం నుంచి డైరెక్ట్ గా వచ్చేవాళ్ళు కాదు. ఆంటే ప్రతీ దేవుడు ఒక తల్లి గర్భంలో జన్మ తీసుకున్న వారే. ఇది మనం పురాణ కాలం నుంచి గమనిస్తున్నాం.

అటువంటి మానవుడు కాస్త కృషి చేస్తే మహాత్ముడు అంటే గొప్ప గొప్ప కార్యాలు ఆంటే ఒక గాంధీలా, ఓ మదర్ థెరిస్సాలా చేయగలడు. అంతేకాదు ఇంకా ఎంతో ఉన్నతమైనటువంటి పనులు కూడా చేయగలడు. మరి అలాంటి మానవుడు సృష్టి పరిణామ క్రమంలో మెల్లి మెల్లిగా లక్షల

సంవత్సరాలు, కోట్ల సంవత్సరాల నుంచి 84 లక్షల రకాల జీవుల యొక్క జన్మలు ఎత్తి రకరకాల అనుభవాలు సంపాదించి ఎన్నెన్నో మార్పులు చోటు చేసుకుని చివరకు మానవ జన్మలో ప్రవేశిస్తాడు. ఇదే పరిణామ క్రమం అంటే.

మానవుడు అంటే "ఎదిగిన జంతువు." అని తెలుసుకోండి. అలాగే జంతువు అంటే "ఎదగబోయే మానవుడు" అని తెలుసుకోండి. మెల్లిగా అలా పరివర్తన చెందుతూ ఉంటాడు. పరివర్తన చెంది ఎదిగిన తర్వాత ఎదిగినట్టుగా ప్రవర్తించాలి, జీవించాలి. అంతేకానీ ఎదగని వాడిలాగా ఇంకా ఆ జంతువుల్లాగే వాటి స్థాయిలో ప్రవర్తిస్తే ఏమనాలి?

అందుచేత ఇన్ని కోట్ల సంవత్సరాల పరిణామ క్రమంలో ఇన్ని జన్మలు తర్వాత మానవుడు ఈ స్థాయికి వచ్చాడు అంటే ఎంత ఉన్నతమైన స్థితి పొందాడో మనం అర్థం చేసుకోవచ్చు. అంత ఉన్నతమైన స్థితి పొందిన మానవుడు మరి ఇంకా ఇంకా ఎదగాలి, కాని అలాకాకుండా ఇంకా దిగజారిపోతున్నాడు.

ఎందుచేతనంటే లోకంలో గమనిస్తే చాలామంది మానవుల యొక్క ప్రవర్తన వారి స్థాయికి తగ్గట్టు ఉండట్లేదు.

అంతేకాదు 84 లక్షల రకాల జీవరాశుల్లో మానవుని ఒక్కడికే బుద్ధి ఇవ్వబడింది. అంటే ఆలోచించే శక్తి అంటే ఏది మంచి- ఏది చెడు, ఏది చేయాలి- ఏది చేయకూడదు, ఏది తినాలి- ఏది తినకూడదు, ఎలా ప్రవర్తించాలి- ఎలా ప్రవర్తించకూడదు అని ఆలోచించే శక్తి అంటే బుద్ధి, తెలివి మానవునికి ఇవ్వబడ్డాయి.

మరి అలాంటప్పుడు మానవుడు అన్నిటికంటే ఉన్నతంగా ప్రవర్తించాలి కానీ చాలా సందర్భాల్లో మానవుడు తన స్థాయిని మరిచి దిగజారి ప్రవర్తిస్తున్నాడు, ఎంతో తక్కువ జీవిలాప్రవర్తిస్తున్నాడు. ఎందుచేతనంటే సృష్టిలో ఏ జీవైనా, ఏ జంతువైనా వాటి స్థాయికి తగ్గట్టు ప్రవర్తిస్తాయి, వాటి ప్రవర్తన

వాటి స్థాయి కంటే దిగజారదు.

కానీ ఉన్నతుడైన మానవుడే వాడిస్థాయి కంటే తక్కువైన జంతువుల్లా ప్రవర్తిస్తూ ఉంటాడు. అలా ప్రవర్తిస్తున్నప్పుడు పెద్దవాళ్ళు ఏమంటారంటే క్రింది స్థాయి జంతువులతో పోలుస్తూ, తిడుతూ ఉంటారు, కాని ఏ జంతువును అలా తిట్టరు. కారణం వాటి స్థాయికి తగ్గట్టుగా ప్రవర్తిస్తాయి కాబట్టి. మరి మానవుడినే ఎందుకు తిడతారు? అంటే జంతువులా దిగజారి ప్రవర్తిస్తాడు కాబట్టే తిడతారు.

అందుచేత కొన్ని ఉదాహరణలు చూద్దాం. ఎవరైనా సరే తన పనులు చేయకుండా ఊరికే తిరుగుతుంటే ఏమిటి అడ్డగాడిదలా తిరుగుతున్నావు? అని గాడిదతో పోలుస్తారు! అలా సమాజంలో కొంతమందిని చూస్తూ ఉంటాం.

కొంతమంది ఏ పనీ చేయడు, ఏ ఉద్యోగం చేయడు, ఎవరికీ ఉప యోగపడడు, సంపాదించడు, కష్టపడడు తినడం, ఊరమ్మట తిరగడం అలాంటి వాడిని ఏమంటారంటే అడ్డగాడిదిలా తిరుగుతున్నావని గాడిదతో పోలుస్తారు.

అలాగే ఎవరైనా ఊరికే తింటూ ఉంటే ఏమిట్రా పందిలా తింటున్నావు? అని పందితో పోలుస్తారు. అలా అదే లోకంగా తింటూ ఉంటే పందిలా తింటున్నావని పందితో పోలుస్తారు. అలాగే ఎవరైనా బాగా తిని బలిస్తే దున్న పోతులా బలిసావని దున్న పోతుతో పోలుస్తారు. ఆ రకంగా పోల్చడమే కాదు తిడతారు కూడా.

అసలు అది ఎక్కడ? నువ్వు ఎక్కడ? ఇంత స్థాయిలో ఉండి దానిలాగా ప్రవర్తిస్తున్నావేంటి? అని దానితో పోలుస్తూ తిడతారు. అలా బాగా తిని ఒళ్ళు బాగా పెంచితే దున్న పోతులా బలిశావని దున్న పోతుతో పోలుస్తారు.

అలాగే పనికి మాలినటువంటి పనులు చేస్తూ ఉంటే ఏమిటి ఆ

కోతి చేష్టలు అని కోతితో పోలుస్తారు! వెకిలి వేషాలు వేస్తే ఏమిటి ఆ కోతిలాగా అని అంటారు. అలాగే ఖాళీగా కూర్చుని ఊరికే మెల్లిగా అరుస్తూ ఉంటే ఏమిటిరా ఆ పిల్లి కూతలు అని పిల్లితో పోలుస్తారు. చూడండి అటువంటి చేయకూడని పనులు, తన కంటే కింది స్థాయి జంతువులు చేసే పనులు చేస్తూ ఉంటే వాటి తోటే పోలుస్తారు.

అలాగే ఖాళీగా కూర్చుని ఊరికే అరుస్తూ ఉంటే ఏమిట్రా కుక్కలా మొరుగుతున్నావ్ అని అంటారు. అలాగే ఎవరైనా బాగా శరీరం పెంచితే ఏనుగులా తయారయ్యావని ఏనుగుతో పోలుస్తారు. అలాగే ఏదో నడవగలిగి కూడా మెల్లి మెల్లిగా నడుస్తూ ఉంటే ఏంటి ఆ తాబేలు నడక అని తాబేలుతో పోలుస్తారు.

ఇక్కడ మనం గమనించినట్లయితే ఇలా ఎన్నో సందర్భాల్లో మానవుల యొక్క ప్రవర్తన జంతువులతో పోల్చుకోవచ్చు. అలా మానవుల ప్రవర్తన ఎందుకు జంతువులతో పోలుస్తారు అంటే మానవుడు తన స్థాయి కంటే దిగజారి ప్రవర్తించడం వల్లే! మరి అలా ప్రవర్తిస్తున్నాడు అంటే దిగజారినట్టే కదా?

చూడండి మానవుడిని అలా తిడతారు కానీ ఏ జంతువుని అలా తిట్టరు. మీరు గమనించండి ఒక ఆవును పందిలా అశుద్ధం తింటున్నావని అనరు. ఆవుని తనకంటే కింద స్థాయి అయినటువంటి పందితో పోల్చరు. కారణం ఆవు అలాంటి పని చేయదు. అలాగే గుర్రాన్ని ఎద్దులా నడుస్తున్నావని అనరు, కారణం అది ఆ పని చేయదు.

గుర్రం ఎంతసేపు వేగమే దాని లక్షణం. దానికి కళ్ళెం వేయకుండా వదిలిపెట్టాలి కానీ, అది చాలా వేగంగా దూసుకుపోతూ ఉంటుంది. అందుచేత దాన్ని ఎద్దుతో పోల్చరు, గుర్రం గుర్రంలాగే ప్రవర్తిస్తుంది, ఆవు ఆవులాగే ప్రవర్తిస్తుంది. అంతేకాదు గుర్రానికి మానవుడే ఇంకా కళ్ళెం వేస్తాడు.

కళ్ళెం వేసి దాని వేగాన్ని అదుపు చేస్తాడు లేకపోతే దాని వేగమే వేరు. అది సహజ సిద్ధంగా జీవిస్తుంది.

అంతేకాదు శాఖాహార జంతువులైనా, మాంసాహార జంతువులైనా సరే ప్రకృతి సహజ సిద్ధంగా జీవిస్తాయి.

మీరు గమనించినట్లయితే శాకాహార జంతువులయినటువంటి ఆవు, గేదే, మేక, ఏనుగు, ఒంటె ఇలాంటివి శాకాహార జంతువులు. ఇవి శాకాహారం దొరకకపోతే కృంగి కృశించి చనిపోవడానికైనా సిద్ధపడతాయి కానీ మాంసాన్ని ముట్టుకోవు.

అలాగే మాంసాహార జంతువులైన సింహం పులి చిరుత నక్క తోడేలు లాంటి జంతువులు మాంసాహారం తింటే కానీ జీవించలేవు. వాటికి మాంసాహారం దొరకకపోతే కృంగి కృషించి చనిపోవడానికైనా సిద్ధపడతాయి కానీ గడ్డి, శాకాహారం తినవు.

అంటే జంతువులు వాటి స్థాయికి తగ్గట్టు ప్రవర్తిస్తాయి, అంటే భగవంతుడి నిర్ణయానికి అనుగుణంగా ప్రవర్తిస్తాయి అని మనకు తెలుస్తుంది.

కానీ ఒక్క మానవుడే తన స్థాయి కంటే దిగజారి ప్రవర్తిస్తున్నాడు కానీ అలా ప్రవర్తించకూడదు. ప్రకృతికి అనుగుణంగా జీవించాలంటే మానవుడికి ఇవ్వబడిన మనసును శుద్ధి చేసుకుని బుద్ధి వికసింప చేసుకుని జీవిస్తే దిగజారి ప్రవర్తించడు.

# తటవర్తి వీరరాఘవరావు గారి రచనలు

1) జీవితశాస్త్రం (మొదటి భాగం) - రూ.130/-
2) జీవితశాస్త్రం (రెండవ భాగం) - రూ.130/-
3) జీవిత సత్యాలు - రూ.130/-
4) సత్యమార్గం - రూ.160/-
5) ధ్యాన శక్తి - రూ.130/-
6) ధ్యాన శాస్త్రం - రూ.130/-
7) ఆత్మ శాస్త్రం - రూ.120/-
8) మరణించకముందే మరణించాలి - రూ.130/-
9) భగవద్గీతా సారం - శ్రీ కృష్ణ సందేశం- రూ.120/-
10) "గైడింగ్" ధ్యానం ఎందుకు కాదు? - రూ.120/-
11) గీతాసందేశం - రూ.120/-
12) ఉపమాన ధ్యాన సందేశాలు -రూ.110/-
13) జీవిత సూక్ష్మాలు - రూ.100/-
14) భగవంతుడంటే - రూ.100/-
15) తెలుసుకోండి - రూ.100/-
16) మెహర్‌బాబా సందేశాలు - రూ.100/-
17) మరణం తర్వాత జరిగేది తెలుసుకుంటే కలిగే లాభాలు- రూ.100/-
18) పత్రీజీ చెప్పిన శ్వాస మీద ధ్యాసా? పత్రీజీ చేయించిన మ్యూజిక్ మీద ధ్యాసా? ఏది సరైన ధ్యానం?- రూ.100/-
19) కోరికల వల్ల నష్టాలు - రూ.100/-
20) శంకరాచార్యుల వారి జ్ఞాన సందేశాలు- రూ.100
21) కఠోపనిషత్తు - రూ.90/-
22) ఉపమాన జ్ఞాన సందేశాలు-రూ.90/-
23) కర్మ సిద్ధాంతం - రూ.80/-
24) ధ్యానమంటే ? - రూ.80/-
25) త్రివిధాలు - రూ.80/-
26) ఉత్తమ పురుషుడు - రూ.80/-
27) మనసు-1 - రూ.80/-
28) మనసు-2 - రూ.80/-
29) శాస్త్రాల అర్థం-అంతరార్థం - రూ.70/-
30) ఆత్మజ్ఞానం ఎందుకు? - రూ.70/-
31) జ్ఞాన జ్యోతి - రూ.70/-
32) జ్ఞాన కుసుమాలు - రూ.70/-
33) మరణం తర్వాత కూడా వచ్చేవి - రూ.70/-
34) షిరిడీ సాయి సందేశాలు - రూ.70/-
35) విద్యార్థుల వికాసానికి ధ్యాన విద్య- రూ.70/-
36) బుద్ధుని సందేశాలు - రూ.70/-
37) భూతదయే దైవత్వం - రూ.70/-
38) ఆత్మహంతకులంటే ఎవరు?- రూ.70/-
39) స్త్రీ జన్మల్లో నేర్చుకునేవి, పురుష జన్మల్లో నేర్చుకునేవి - రూ.70/-
40) ధర్మ సూక్ష్మాలు - రూ.70/-
41) ఆశ్చర్యకరమైన విషయాలు -రూ.70/-
42) మానవునిలోని చెడు -రూ.70/-
43) మేడమ్ బ్లావెట్స్కీ సందేశాలు -రూ.70/-
44) చివటం అమ్మవారి సందేశాలు - రూ.70/-
45) మోక్షం అంటే? - రూ.70/-
46) కబీరు సందేశాలు-1 -రూ.70/-
47) కబీరు సందేశాలు-2 -రూ.60/-
48) దుఃఖ నివారణామార్గం - రూ.60/-
49) బ్రహ్మజ్ఞానం - రూ.60/-
50) ధ్యానం (పత్రీజీ) - రూ.60/-
51) ధ్యానం వల్లనే జ్ఞానం - రూ.60/-
52) అతీంద్రియ శక్తులు - రూ.60/-
53) ఆలోచించండి - రూ.60/-
54) నిర్వాణ మార్గం - రూ.60/-
55) ధ్యానులకు సూచనలు - రూ.60/-
56) యోగీశ్వరుల సందేశాలు - రూ.60/-
57) మాణిక్యేశ్వరి మాత సందేశాలు-1 - రూ.60/-
58) మాణిక్యేశ్వరి మాత సందేశాలు-2 - రూ.50/-
58) మాస్టర్‌గా ఎదగాలంటే? -రూ.50/-
60) భగవంతుని ఇష్టులవ్వాలంటే-రూ.50/-
61) సంకల్పమంటే? - రూ.50/-
62) ఈ జీవితం ఎందుకు? - రూ.50/-
63) ఆశ్చర్యం... ఆశ్చర్యం - రూ.50/-
64) మూడురకాల భవిష్యత్తులు -రూ.50/-
65) అరిహంత్ - రూ.50/-
66) బుద్ధి వికసించిన వారి ప్రవర్తన - రూ.50/-
67) భార్యభర్తలు గొడవలు పడకూడదంటే - రూ.40/-
68) విదురుని సందేశాలు -రూ.40/-
69) మూడురకాల జీవితాలు -రూ.40/-
70) ఆర్థిక పరిస్థితి పెంచుకోవాలంటే- రూ.40/-
71) ఛాంపియన్ అవ్వాలంటే? -రూ.40/-
72) బ్రహ్మం అంటే? -రూ.40/-
73) శంకరాచార్యుల వారి జాగ్రత పంచకం -రూ.40/-
74) శంకరాచార్యుల వారి నిర్వాణ షట్కం -రూ.40/-
75) మహాత్ముల సందేశాలు - రూ.40/-
76) సత్యం - రూ.40/-
77) చక్రాలు - రూ.40/-
78) గురువును గుర్తించడం ఎలా? - రూ.40/-
79) భాగవత సన్నివేశాల అంతరార్థం- రూ.40/-
80) మౌన ధ్యానం - రూ.40/-
81) మనం ఇహలోకవాసులమా? పరలోకవాసులమా? -రూ.20/-
82) శాకాహారమే మానవాహారం - రూ.15/-
83) అహింస మరియు శాఖాహారం- రూ.15/-



యుక్త వయసు వచ్చేసరికి అందరూ సంసార జీవితంలోకి ప్రవేశిస్తారు. విచిత్రం ఏమిటంటే పెళ్లి చేసుకునే వరకు బాగానే ఉంటుంది. పెళ్లి చేసుకున్నప్పటి నుంచి గొడవలు ప్రారంభమవుతాయి. భార్యాభర్తల మధ్య సఖ్యత లేక పోవడం వల్ల సంసారం కూడా నరకంగానే తయారు అవుతుంది. ఏదో చాలా కొద్ది సంసారాలలో అన్యోన్యంగా ఉంటారు, కొంతమంది సర్దుకు పోతూ ఉంటారు.

**భార్యాభర్తలు గొడవలు పడకూడదంటే ఇవి పాటించాలి**

**1.**అవసరాలకు పరిమితం పోవడం, కోరికలకు బానిస కాకపోవడం, **2.**మాంసాహారం మానేయడం, **3.** ఎదుటివారిలోని లోపాలు చూడకుండా వారిలోని విశిష్టతలను చూడగలగాలి, **4.** “ఇద్దరి మానసిక స్థితులు ఒకే రకంగా ఉండాలి”, **5.** “ ప్రేమ సహజ గుణం కావాలి”.

అందుచేత భార్యాభర్తలు ఇద్దరూ ధ్యానం చెయ్యాలి. ‘ధ్యానం’ చేసే కొద్ది మీలో ఈ లక్షణాలు పెరుగుతాయి. ఈ ఐదు రకాల లోపాలు అవన్నీ మెల్లి మెల్లిగా పోతాయి. మీ సంసారం స్వర్గమయమవుతుంది.

- బ్రహ్మర్షి తటవర్తి వీర రాఘవరావు

రూ.**40**/-

**తటవర్తి వీరరాఘవరావు, రాజ్యలక్ష్మి గార్ల పుస్తకములు**

**వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకొనుటకు**

**ఈ QR codesను google lens లో స్కాన్ చేయండి.**

| Telugu Books | English Books | Hindi Books | Kannada Books | Tamil Books |
|---|---|---|---|---|